జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్‌ను కలిసిన
## యువనేత బోడేపూడి విఘ్నేష్



విజయవాడ, మహానాడు:
డిప్యూటీ స్పీకర్, ఉండి శాసన సభ్యుడు కనుమూరు రఘురామకృష్ణ రాజును మహానాడు మీడియా అధినేత బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్) తనయుడు, యువనేత బోడేపూడి విఘ్నేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన ఆర్ఆర్ఆర్‌ను విజయవాడ క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందచేసి విఘ్నేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మహానాడు ఈ పేపర్, యూట్యూబ్ ఛానల్ అతి తక్కువ కాలంలో ఆదరణ పొందాయని కొనియాడారు. రాబోయే రోజుల్లో యువత రాజకీయాల్లోకి వచ్చి చురుకైనా పాత్ర వహించాలని విఘ్నేష్‌కు సూచించారు.

# కొండెక్కిన నిబంధనలు

- తిరుమలపై ఆ హొటల్‌కు నిబంధనలు వర్తించవా?
- గడువు తీరిన తర్వాత కూడా డిడిని ఆమోదిస్తారా?
- అందుకు అనుమతి ఎవరిచ్చారు?
- ఇచ్చిన స్థలం పక్కనే మరింత స్థలం ఆక్రమణ
- అందులో కూరల సామాగ్రి కోసం షెడ్డు
- బయటకు పొక్కడంతో హొటల్‌ను మూసివేయించిన వైనం
- టెండరు నిబంధనలు తుంగలో తొక్కిన అధికారులు
- టూరిజం హొటళ్ల లీజు సంగతేమిటి?
- మెప్పించిన వారికే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, తట్టలకు అనుమతులా?

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

తిరుమలపై వాడుకున్న వారికి వాడుకున్నంత అన్నమాటలు వినిపిస్తూనే ఉంటాయి. దానికి ప్రభుత్వాలు, పార్టీలతో పనిలేదు. ఎవరిని సంతృప్తి పరిస్తే వారికి కావలసినవి వచ్చేస్తుంటాయన్నది బహిరంగ రహస్యమే. సీఎంలు, చైర్మన్లు వస్తుంటారు. పోతుంటారు. మేము మాత్రం లోకల్ అన్నది కొండపై కొలువుదీరిన అధికారుల విధానం. బరువు పెడితే చాలు పరువు సంగతి చూడరు. ఇప్పటివరకూ వెలుగుచూసిన అనేక కుంభకోణాలే దానికి నిదర్శనం.

తాజాగా తిరుమల కొండపై వెలసిన ఒక హొటల్‌కు దయగల ప్రభువులు, ఇలాంటి మినహాయింపులే ఇచ్చి.. అది బయటకు పొక్కడంతో మళ్లీ దానిని మూయించివేసిన వైచిత్రి ఇది. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ఠాకూర్‌లేన్‌కు చెందిన ఓ కంపెనీ.. సన్నిధానం వద్ద హొటల్‌ను లీజుకు తీసుకుంది. టెండరు నిబంధనల ప్రకారం అంతా కలిపి నెలకు 27 లక్షల రూపాయల అద్దెచెల్లించాలని, అందుకు డిపాజిట్‌ను 23-7-2024న డిడి రూపంలో చెల్లించాలని పేర్కొన్నారు. అంతవరకూ బాగానే ఉంది.

అయితే సదరు హొటల్ యాజమాన్యం మాత్రం గడువు ముగిసిన తర్వాత, అంటే 24వ తేదీన.. ఒక కోటి నాలుగులక్షల 25 వేల 600 రూపాయలు 87644 నెంబరుతో ఎస్‌బీఐ హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడ బ్రాంచి నుంచి డిపాజిడ్ తాలూకు డిడిని ఇచ్చారు. నిబంధనల ప్రకారం గడువు ముగిసిన తర్వాత ఇచ్చిన డిడిలు చెల్లవని చెప్పాల్సిన అధికారులు, ఆ డిడిని మహాప్రసాదంలా తీసుకోవడమే విచిత్రం.

దానితోపాటు సదరు హొటల్‌కు కేటాయించిన స్థలం సరిపోక, పక్కనే ఉన్న నాలుగువేల చదరపు గజాల ఖాళీ స్థలం కూడా స్వాధీనం చేసుకుని.. అక్కడ వంట సామాగ్రి, ఇతర వస్తువులు పెట్టుకునేందుకు ఏకంగా షెడ్డు నిర్మించడం విమర్శలకు దారితీసింది. అయినా అవి టీటీడీ విజిలెన్స్, రెవిన్యూ అధికారులకు కనిపించకపోవడమే వింత. అసలు ఎక్కడైనా టెండరు నిబంధ నలు పాటించిన తర్వాతనే సదరు సంస్థలకు విద్యుత్‌తోపాటు.. విజిలెన్స్, హెల్త్, ఫైర్ సర్వీస్ విభాగాలు తనిఖీ చేసిన తర్వాత మిగిలిన అనుమతులు ఇస్తుంటాయి.

కానీ విచిత్రంగా ఈ హొటల్‌కు మాత్రం అవేమీ లేకుండానే.. ముందుగానే అన్ని అనుమతులు ఇచ్చేశారు. పైగా దానిని టీటీడీ పెద్ద తలలే ప్రారంభించడం ఇంకో విశేషం.



సహజంగా కొండపైన హొటళ్లు, రెస్టారెంట్లను టీటీడీ పెద్ద తలలు ప్రారంభించరు. ఎందుకంటే లీజుకు సంబంధించిన బకాయిలు, విజిలెన్స్ ఫిర్యాదులుంటాయన్న లంపటాలుంటాయి కాబట్టి. అయినా సరే ఆ హొటల్‌కు మినహాయింపు ఇచ్చేయడం విమర్శలకు దారితీసింది.

కాగా హొటల్ ప్రారంభించిన తర్వాత.. టీటీడీ హెల్త్ డిపాజిట్ దానిని పరిశీలించి, అక్కడి పరిసరాలు, వస్తువుల నాణ్యత బట్టి హొటల్‌లో తినుబండారాల రేట్లు నిర్దేశిస్తుంటారు. అంతేగానీ.. మా ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముకుంటామంటే కుదరదు. ఆ ప్రకారంగా సదరు హొటల్ యాజమాన్యం భోజనం ధరను 150 రూపాయలుగా నిర్ణయించింది. అయితే హొటల్ యాజమాన్యం మాత్రం భోజనానికి టాక్సులతో కలిపి 428 రూపాయలు, ఫ్రైడ్‌రైస్ 367 రూపాయలు తీసుకోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దీనిపై టీటీడీకి సంబంధించిన ఈ వ్యవహారాలన్నీ బయటకు పొక్కిన నేపథ్యంలో.. ఈ వ్యవహారంపై 'మహానాడు' టీటీడీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ.భాస్కర నారాయణ చౌదరిని వివరణ కోరింది. గడువు ముగిసిన త ర్వాత హొటల్ యాజమాన్యం ఇచ్చిన డిడిని ఎలా తీసుకున్నారని, అందుకు ఎవరు అనుమతించారని ప్రశ్నించింది. దానితో తనకు సంబంధం లేదని, ఈఓ గారు పర్మిషన్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత ఆ హొటల్‌ను మిగతా.. 4లో



## కొండపై 'సాయి' మహిమ

తిరుమల కొండపై వెంకన్న మహిమలు మాత్రమే తెలిసిన వారు.. ఇప్పుడు 'సాయి మహిమ'లు తెలుసుకుని నోరెళ్లబెడుతున్నారట. ఆయన ఓ పెద్దతలకు తలలో నాలుకలా వ్యవహరిస్తూ, కొండపై వ్యవహారాలు చక్కబెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, తట్టలు, హాకర్స్‌కు స్థలం కేటాయింపు వ్యవహారాలలో, 'సాయి మహిమ' బాగా పని చేస్తోందన్న ప్రచారం జరుగుతోంది. 'తాతగారికి చెప్పి మీ పనులు పూర్తి చేస్తా'నని భరోసా ఇస్తున్నట్లు కొండపైన, కింద విపరీతమైన ప్రచారం బహిరంగంగానే జరుగుతోంది.

ఎందుకంటే.. కొండపై ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, తట్టలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. వీరికి వాటిని కేటాయిస్తే లక్షల ఆదాయం మిగతా.. 4లో



బీసీలపై సీఎం చంద్రబాబు వరాల జల్లు

3లో



మల్లాయపాలెంలోని మంచినీటి పథకాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్

3లో



ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన

3లో



రేవంత్.. నువ్వు మనిషివైతే.. మాట మీద నిలబడితే..

6లో

## పింఛన్ల తొలగింపు కాదు..
# పింఛన్ల తనిఖీ జరుగుతోంది

- పింఛన్ల తొలగింపు అంటూ తప్పుడు ప్రచారం
- అర్హులైన వారు ఆందోళన పడాల్సిన పనిలేదు
- మూడు నెలల్లో దివ్యాంగుల పింఛన్లపై తనిఖీలు పూర్తి
- బీసీ వెల్ఫేర్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష
- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై కసరత్తు
- స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం
- నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్ల తక్షణ మరమ్మతులకు ముఖ్యమంత్రి ఆదేశం
- స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి,మహానాడు:
బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిపెట్టారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే.....వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ధి జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మిగతా.. 2లో

## టాలీవుడ్‌కు 'బెనిఫిట్' భయం!

- సినీ ఇండస్ట్రీలో కుదపు
- సీఎంను కలిసేందుకు నిర్మాతల ప్రయత్నాలు
- మధ్యవర్తిత్వం కోసం ఓ మంత్రికి ఆఫర్..
- సీఎంను కలుస్తామన్న నిర్మాత నాగవంశీ
- బెన్ఫిట్ షోలు, టికెట్ రేట్లపై హైరానా
- సంక్రాంతి సినిమాలకు ఎఫెక్ట్ అని టెన్షన్

హైదరాబాద్, మహానాడు:
హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన, అధిక ధరల విమర్శల కారణంగా ఇకనుంచి ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలు,



సినిమా టికెట్ ధరల పెంపును రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటించడం సంచలనం రేపింది. దీని ప్రభావం వచ్చే సంక్రాంతికి విడుదల కానున్న పెద్ద సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్', 'సంక్రాంతికి వస్తున్నాం'పై పడే అవకాశం ఉంది.

ఈ నేపథ్యంలోనే మిగతా.. 2లో




## ప్రపంచమంతా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్

- సేవ, కరుణ, ప్రేమకు క్రిస్టియానిటీ ప్రతీక
- మైనారిటీ వర్గాల భద్రత, సంక్షేమానికి అండగా ఉంటాం
- గుంటూరులోని క్రిస్టియన్ భవనాన్ని త్వరలోనే పూర్తిచేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు

అమరావతి,మహానాడు:
ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏసుప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. మిగతా.. 2లో

## ఆంధ్రాను అవినీతికి అడ్డాగా మార్చిన జగన్!

- ఆ ఫలితమే నేడు ప్రజలపై విద్యుత్ భారం
- ఓడరేవులు, అంబులెన్సులు, బొగ్గు సరఫరా, ఎస్ఈజెడ్ అంటూ
- అన్నింటినీ అరబిందోకు కట్టబెట్టిన మాజీ సీఎం
- నాసిరకం బొగ్గు సరఫరా
- ఏపీ జెన్కోకు రూ. వందల కోట్లు నష్టం, ప్రజలపై భారం
- విజయసాయిరెడ్డి వియ్యంకుడికి ఆదాయం సమకూర్చడం కోసం
- ట్రూఅప్, కోల్ తదితర ఛార్జీలు అంటూ ప్రజలపై భారం
- తక్షణమే సీఐడి, విజిలెన్స్ విచారణ చేసి జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి,
- అరబిందో దోపిడీ దందాను బయటపెట్టి, జరిగిన నష్టాన్ని రాబట్టాలి
- 104, 108 అంబులెన్సుల అవినీతినీ బయటపెట్టాలి
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్




మంగళగిరి, మహానాడు:
జగన్ రెడ్డి హయాంలో అన్నిటిలోనూ వైసీపీ నాయకులు దోపిడీ పర్వం కొనసాగించారని, ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024





## ప్రపంచమంతా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్

(మొదటిపేజీ తరువాయి..)

అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.



### ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలి

ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటీ. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఏసుప్రభువు స్ఫూర్తితో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి క్రిస్టియన్స్ మంచి చదువులు అందించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సేవలందించారు. పశువుల పాకలో పుట్టి, గొర్రెల కాపరిగా పెరిగి నిరాడంబరతను ప్రభువు చాటుకున్నారు. నమ్మినవారి కోసం బలిదానానికి కూడా వెనుకాడని క్రీస్తు గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. ఎల్లప్పుడూ ప్రభువు త్యాగాన్ని స్మరించుకుని శాంతి మార్గాన్ని అనుసరించి ప్రేమ తత్వాన్ని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

### సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం

సమైఖ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకులు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతతకు ఎప్పుడూ అండగా ఉంటాము. సమైఖ్య రాష్ట్రంలో చర్చిపై దాడి జరిగితే నేను స్వయంగా వెళ్లి విచారణ చేశాను. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నియంత్రిం చాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం.

గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసి లికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం.

జెరూసలెం వెళ్లే వారికి మొట్ట మొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం. క్రైస్తవ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు అందించడంతో పాటు ట్యూషన్ ఫీజులు రీయింబర్స్ చేశాం. కానీ క్రిస్టియన్ సంస్థలు ప్రారంభించిన ఎయిడెడ్ విద్యా సంస్థలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారు. పేదల పట్ల, ధర్మాన్ని నమ్మిన వారి పట్ల దేవుడు ఎల్లప్పుడూ ఉంటారు.



### క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు

రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నాయి. వారసత్వ అప్పులు వెంటాడు తున్నాయి. గతంలో మూడు సార్లు సీఎంగా చేసినా ఇంత కష్టమనిపించ లేదు. తవ్విన కొద్దీ గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులు బయటపడుతున్నాయి. అయినా పట్టుదలతో పోరాడుతున్నాం. మీరు నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చుతాను. క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం. నేను ఎప్పుడూ పేదల పక్షపాతిగానే ఉంటాను. పేదరికం లేని సమాజం కోసం ఆలోచిస్తున్నాను. స్వర్ణాంధ్ర విజన్ 2047లో మొదటి అంశం పేదరిక నిర్మూలన గురించి పొందుపరిచాం. ఆర్థిక అసమానతలు తగ్గించేం దుకు కలిసి పనిచేద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## టాలీవుడ్‌కు 'బెనిఫిట్' భయం!

(మొదటిపేజీ తరువాయి..)

టాలీవుడ్ ప్రముఖులు ముఖ్యమంత్రిని కలిసే యోచనలో ఉన్నారు. దీనికోసం సీఎం దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. దీనికోసం ఓ మంత్రిని మధ్యవర్తిత్వం కోసం ప్లాన్ చేస్తున్నారు. కానీ, సదరు మంత్రి మాత్రం ఇప్పుడున్న పరిస్థితుల్లో ధైర్యం చేయడం లేదని టాక్.

### టాలీవుడ్‌లో టెన్షన్

పుష్ప వివాదం టాలీవుడ్ ను టెన్షన్ పెడుతోంది. ఈ ఘటన విషయంలో రేవంత్ రెడ్డి షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు తెలంగాణలో ఎలాంటి బెనిఫిట్ షోలకు అనుమతి లేదని, అలాగే సినిమా టికెట్ల రేట్లు కూడా పెంచనని ప్రకటించారు. ఈ నిర్ణయం పట్ల సినిమా ఇండస్ట్రీ ఎదురు చెప్పలేదు. కేవలం మౌనం మాత్రమే పాటిస్తున్నారు. ఎంతైనా సర్కారుతో పెట్టుకుంటే ఇండస్ట్రీకి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. ఇప్పటికే సినీ ఇండస్ట్రీకి చెందిన కొంతమంది ప్రభుత్వం ముందు టార్గెట్‌గా ఉన్నారు. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్‌వివాదం.. ఇండస్ట్రీ మొత్తాన్ని ఆందోళనలో పడేసింది.

### మేం కలుస్తాం.. టైం ఇవ్వండి

ఈ నేపథ్యంలో తెలుగు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే యోచనలో ఉన్నామని ప్రకటించారు. ఈ మేరకు నిర్మాత నాగవంశీ వెల్లడించారు. రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలపై చర్చిస్తామని నాగవంశీ అన్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకూ మహారాజ్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ సినిమా నిర్మిస్తున్నారు.

సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ సినిమా విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా అని అడగ్గా ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ అపలేరని ఈసారి నుంచి కస్త జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుందని, ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలం అన్నవారు ఒకవేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా అని తెలిపారు. వారి పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటామని, ఇటీవల జరిగిన ఘటనలు మరో సారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు.

అంతేకాకుండా సినీ పరిశ్రమ ఎక్కడికీ వెళ్లదని, హైదరాబాద్‌లో ఉంటుందని నిర్మాత నాగ వంశీ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్నదంతా తప్పుడు ప్రచారమని కుండబద్దలు కొట్టారు. తాను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్లో ఇల్లు కట్టుకున్నానని, మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తానన్నారు. ఏపీలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్నప్పటి నుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా సపోర్ట్ ఇస్తూనే ఉన్నారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఇండస్ట్రీ సరిసమానంగా చూస్తోందని, ప్రభుత్వాలు కూడా అలాగే సపోర్ట్ చేస్తున్నాయని నిర్మాత నాగవంశీ అన్నారు.

### సంక్రాంతి కష్టాలు

మరోవైపు, సంక్రాంతికి మూడు పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ కాబోతున్న యి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపునకు అనుమతి లేకుంటే నిండా నష్టపోతామని నిర్మాతలు, దర్శకులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంక్రాంతికి రాంచరణ్. నటించిన గేమ్ చేంజర్, బాలకృష్ణ సినిమా ఢాకుమహరాజ్, విక్టరీ వెంకటేశ్ సినిమా సంక్రాంతికి వస్తున్నాం.. రిలీజ్ కానున్నాయి.

ఈ సినిమాల్లో గేమ్ చేంజర్ భారీ బడ్జెట్ మూవీ. దీనికితోడు గేమ్ చేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలకు దిల్ రాజు నిర్మాతగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటన ప్రకారం బెనిఫిట్ షోలు, టికెట్ల ధర పెంపు ఉండదు. అదే జరిగితే ఇబ్బందులు తప్పవనే భావన సినీ నిర్మాతల్లో నెలకొంది. అయితే, గేమ్ ఛేంజర్ కోసం ఇప్పటికే విదేశాల్లో సైతం ఈవెంట్లు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో టికెట్ ధరలపై టెన్షన్ నెలకొన్నది.

### బన్నీ తప్పు చేశాడా

సీఎం ప్రకటన తర్వాత గంటల వ్యవధిలోఅల్లు అర్జున్ తన నివాసంలో ప్రెస్ మీట్ పెట్టి, తన వ్యక్తిత్వ హననం చేశారంటూ సీఎంను ఉద్దేశించి మాట్లాడటాన్ని సినీ నిర్మాతలు తప్పుపడుతున్నారు. అదంతా తప్పుడు ఆలోచనని, అల్లు అర్జున్‌కు రాంగ్ గైడ్‌లెన్స్ ఇస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికైనా ప్రభుత్వం సహకరిస్తేనే ఇండస్ట్రీకి లాభం ఉంటుందని, ఒక్క సంఘటనను కారణంగా చూపించి, బేషజాలకు వెళ్తే.. ఇండస్ట్రీ మొత్తానికే నష్టమని భావిస్తున్నారు. నిజానికి, బన్నీ ప్రెస్ మీట్ పెట్టడం ద్వారా గ్యాప్ పెర గిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి ఉండకపోతే జనాల్లో వ్యతిరేకత వచ్చేది కాదని సినీ వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి.



## పింఛన్ల తొలగింపు కాదు..
## పింఛన్ల తనిఖీ జరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు.

దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్లేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి.....న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

### సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన

బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు.

2024-25 సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బడ్జెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు.

13 బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్ కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది.

దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2014-19 మధ్య విదేశాల్లో చదువుకున్న బీసీ విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 2024-25 బడ్జెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బీసీ భవనాల నిర్మాణాలకు 2016-17లో నాటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బీసీ నేతలు కోరు తున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బీసి భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బడ్జెట్ లో రూ.896.79 కోట్లు కేటాయిచింది.

రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. అయితే వీటిలో 4 భవనాల నిర్మాణం ప్రారంభం కాగా గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు.

నిలిచిపోయిన 4 కాపు భవనాలను కూడా పూర్తి చేసేందుకు అవసరమైన రూ.5.40 కోట్ల విడుదలకు సీఎం అంగీకారం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మణ్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించగా....ప్రతి సామాజిక వర్గానికి ఇలా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సోసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్లు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని...ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సీఎం సూచించారు.

### ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు

రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించ నున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బీసీ విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది.

### సామాజిక పింఛన్లతనిఖీ జరపండి..
### అర్హులకే పింఛన్లు అందాలి

సమీక్షలో సామాజిక పింఛన్ల పంపిణీ అంశంపైనా చర్చ జరిగింది. రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లలో అనేక మంది అనర్హులు ఉన్నారని చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేలతో పాటు..అధికారుల నివేదికల్లో కూడా ఇదే అంశం స్పష్టం అవుతోంది. దీంతో పింఛన్ల తనిఖీ చేపట్టారు. దీనిపై సీఎం మాటా డుతూ....అర్హులకు అందరికీ పింఛన్లు, పథకాలు అందాలన్నది తమ ఉద్దేశమని...ఇదే సమయంలో అనర్హులకు ఫించన్లు ఇవ్వడం సరికాదని అన్నారు. ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అనే విషయం తేలాలంటే నిర్థిష్టమైన నిబంధనలు అమలవ్వాలన్నారు.

అనర్హులను తొలగించేందుకు పూర్తి స్థాయిలో పింఛన్ల తనిఖీ చేపట్టాలన్నారు. పింఛన్ల తనిఖీ కార్యక్రమాన్ని కొందరు పింఛన్ల తొలగింపు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని...దీనిపై అర్హులైన వారు ఆందోళన పడాల్సిన పనిలేదని సీఎం భరోసా ఇచ్చారు. అర్హులకే సాయమనేది తమ విధానమని సీఎం చెప్పారు. మూడునెలల్లో దివ్యాంగుల పింఛన్లపై తనిఖీలు పూర్తి చేయాలని...తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చే డాక్టర్లు, అధికారులు, సిబ్బందిపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

ఒక సారి తప్పుడు సర్టిఫికెట్ ఇస్తే....ఎప్పటికైనా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రూ.15,000 పెన్షన్ తీసుకుంటున్న 24 వేల మంది ఇంటికెళ్లి పరిశీలించాలని..వారు ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం సూచించారు. తప్పుడు సర్టిఫికెట్లతో ప్రభుత్వాన్ని మోసం చేస్తే సహించేది లేదన్నారు. సమీక్షలో మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, సవిత, అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రాను అవినీతికి అడ్డాగా మార్చిన జగన్!

(మొదటిపేజీ తరువాయి..)

ఏపీ జెన్‌కో అవినీతిలో విజయసాయిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి పాత్ర కీలకమైనవని ఆయన ఆరోపించారు. సోమవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. "అవినీతికి ఏదీ అతీతం కాదనే విధంగా అన్నిటిలోనూ ఐదేళ్ళపాటు వైసీపీ నాయకులు దోపిడీ పర్వం కొనసాగింది. వారి దోపిడీలపై విచారణ జరిపేందుకు అన్ని శాఖల్లో స్టాఫ్ సరిపోవడం లేదు.

అవినీతికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను జగన్ రెడ్డి మార్చాడం వల్ల నేడు ప్రజలపై విద్యుత్ భారం పడుతోంది. కృష్ణపట్టణం కోల్ సప్లై, పోర్టులు, ఆంబులెన్స్ సర్వీసులు ఇలా అన్నింటినీ అరబిందోకు జగన్ రెడ్డి కట్టబెట్టారు. మేం ఏమి చేసినా చెల్లిద్ది, ప్రజలు ఏమైపోతే నాకేం, ప్రజలపైనే భారం మోపుతామంటూ అరబిందోకు ప్రత్యేక చట్టం పెట్టినట్లు జగన్ రెడ్డి వ్యవహరించాడు. 2022 ఫిబ్రవరి 15న కృష్ణపట్టణంలోని 2,400 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్ జెన్‌కోకి 4.5 లక్షల టన్నుల బొగ్గును అరబిందో సరఫరా చేసింది. ఆ బొగ్గు మొత్తం మట్టి మషానంతో కలిసి ఉందని, టీఎల్ఎఫ్ ప్లాంట్ లోడ్‌ఫాక్టర్ దిగజారి పోయిందని జెన్కో ఉద్యోగులు ధర్నా చేశారు. మట్టి మషానంతో కలిసిపోయిందని ఫోటోలతో నేను నిరూపించి ప్రశ్నించాను.

కృష్ణపట్టణం ఓడరేవులో ట్రైడెంట్ అండ్ నాలెడ్జ్ కంపెనీల పేరుతో లక్ష టన్నుల బొగ్గును దిగుమతి చేశారు. దీనిపై కూడా నాడు పోర్టు వద్ద మేం నిరసన చేయడంతో దాంతో భయపడి బొగ్గు డంప్ చేశారు. టన్ను రూ.8,500 చొప్పున రూ.382 కోట్లు పెట్టి బొగ్గును ఏపీ జెన్కోకు అరబిందో సంస్థ రవాణా అమ్మింది. జగన్ రెడ్డి హయాంలో 40 శాతం ప్లాంట్ లోడ్ ఫాక్టర్ ఉండగా ప్రభుత్వం మారాగానే 55 శాతానికి పెరింగింది. నాశిరక బొగ్గును కొనడం, మార్కెట్ ధర కంటే ఎక్కువ వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేయడం వంటి వాటి వల్ల ఏపీ జెన్కోకు సుమారు రూ.7 వందల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు నష్టం వాటిల్లింది. అన్నీ తెలిసికూడా విజయసాయిరెడ్డి వియ్యంకుడికి ఆదాయం సమకూర్చడం కోసం ట్రూఅప్, బొగ్గు అంటూ తదితర ఛార్జీలు పేరుతో ప్రజలపై జగన్ రెడ్డి భారం మొపాడు. పీఎల్ఎఫ్ శాతం పడిపోవడంతో ఆక్వా పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ అందించలేకపోయాడు. నేడు ఏ అధికారైన లంచం తీసుకుంటే వెంటనే ఏసీబీ చర్యలు తీసుకుంటుంది. అరబిందోకు ప్రత్యేక చట్టమేమి లేదు. వారు చట్టాలకు అతీతులు కారు. పెద్ద మొత్తంలో అరబిందో సంస్థ అవినీతికి పాల్పడినట్టు ఆధారాలు ఉంటే నేడు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు దీనిపై సీఐడీ, విజిలెన్స్ విచారణ జరిపి అరబిందో దోపిడీ దందాలను బయటపెట్టి, ఏపీ జెన్కోకు జరిగిన నష్టాన్ని అరబిందో వద్ద నుండే రాబట్టాలి. 104, 108 అంబులెన్స్ సర్వీస్‌లో కూడా అరబిందో కుంభకోణాన్ని అసెంబ్లీ సాక్షిగా నేను బయటపెట్టాను. దీనిపై కూడా విచారణ జరపాలి" అని డిమాండ్ చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024





# మల్లాయపాలెంలోని మంచినీటి పథకాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్

**గుడివాడ, మహానాడు:** నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలోని 44 గ్రామాల్లో మంచినీటి సరఫరరా వ్యవస్థకు మరమ్మతులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా సరిగా లేదన్న విషయం పల్లె పండుగ కార్యక్రమంలో పవన్ దృష్టికి గుడివాడ శాసన సభ్యుడు వెనిగండ్ల రాము తీసుకువెళ్ళారు. రూ. 3.8 కోట్ల నిధులు కేటాయంచి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు.





ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో పంచాయతీకి రూ. 4 లక్షల ఖర్చు చేసి ఫిల్టర్ బెడ్లు మార్పు చేశారు. 14 గ్రామాల పరిధిలో ఫిల్టర్ బెడ్ల మార్పు ప్రక్రియ పూర్తి అయిన క్రమంలో సోమవారం పవన్ కల్యాణ్ మల్లాయపాలెం రక్షిత



మంచి నీటి సరఫరా కేంద్రం వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. స్టోరేజీ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లతోపాటు– 14 గ్రామాల్లో మరమ్మతులకు ముందు, తర్వాత నీటి నమూనాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం నియోజకవర్గానికి వచ్చిన పవన్‌కి స్థానిక శాసన సభ్యుడు వెనిగెండ్ల రాము ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ డి.కె.బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అటవీ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మొజం అలీ ఖాన్ ఏకగ్రీవ ఎన్నిక

**ఢిల్లీ:** అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య జాతీయ సమావేశం నిన్న ఆదివారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డీ. మోజామ్ అలీ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన పవన్ కుమార్ (ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గజ్వేల్) దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆజం హుస్సేన్ (మెదక్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్) ఆలిండియా జాయింట్ సెక్రటరీగా, జాకీర్ ( డిప్యూటీ రేంజి ఆఫీసర్ మహబూబ్ నగర్) ఆలిండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు.



# యువతను వ్యవసాయం వైపు మళ్లించకపోతే పెను ప్రమాదం

- మాజీ వ్యవసాయశాఖ మంత్రి రఘువీరారెడ్డి

**హైదరాబాద్:** విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడం పై నేడు మనందరం దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్. రఘువీరా రెడ్డి సూచించారు. లేకపోతే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారని.. ఆ సంక్షోభ నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు సూచించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు నిర్వహించిన వజ్రోత్సవ ఉత్సవాల ధన్యవాదాల సమావేశం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రఘువీరారెడ్డి హాజరై ప్రసంగించారు. 50 ఏళ్ల క్రితం





తాను ఇదే విశ్వవిద్యాలయంలో BSC లో చేరుదామను కున్నప్పటికీ, ఇంటర్ మార్కులు తక్కువ రావడంవల్ల చదవలేకపోయానని కానీ తర్వాత సుమారు 11 సంవత్సరాలు పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ మంత్రిగా రైతాంగానికి సేవలు అందించే అవకాశం చిక్కిందన్నారు.

తాను మంత్రిగా ఉన్నప్పుడు అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్‌ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చామన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రథమ స్థానంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ అంశాలకి సంబంధించి తాను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ఇస్తానని.. హామీ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అత్యున్నత స్థానాలకి ఎదిగినప్పుడు, రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు కలుగుతాయని రఘువీరారెడ్డి అన్నారు.

2004 – 2014 మధ్య వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక వెలుగు వెలిగిందని తర్వాత ఆ వెలుగులు మసకబారిపోయాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తమ ప్రభుత్వానికి వ్యవసాయం, విద్య అత్యంత ప్రాధాన్యత అంశాలు అన్నారు. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపకులపతుల నియామకాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పురోగతి కోసం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని హర్కర వేణుగోపాల్ స్పష్టం చేశారు.

అందరి సహకారంతో వజ్రోత్సవ ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. గత చరిత్రని స్మరించుకుంటూ భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఈ వజ్రోత్సవాలు ఉపకరిస్తాయన్నారు.

అనేక మంది మాజీ మంత్రులు, మాజీ ఉపకులపతులు, పూర్వ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కృషితో విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడతానని అల్దాస్ జానయ్య హామీ ఇచ్చారు. వజ్రోత్సవాలు తమకు స్ఫూర్తినిచ్చాయని బోధన, బోధనేతల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలపై సీఎం చంద్రబాబు వరాల జల్లు

- ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 కోట్లు
- బీసీ హాస్టల్ విద్యార్థులకు రూ.155.32 కోట్ల అదనపు చెల్లింపు
- డైట్ బిల్లులకు రూ.45.52 కోట్లు
- కాస్మోటిక్ ఛార్జీల కింద రూ.21.60 కోట్లు
- అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు
- 104 హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు
- అసంపూర్తిగా నిలిచిన 5 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**అమరావతి:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతులపై సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సమీక్షాసమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

ఈ సమావేశంలో మంత్రి సవిత, ఆ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గత నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన నిధులు, ఈ 6 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు అంశాల వారీగా సమీక్షించారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థుల డైట్ బిల్లుల కోసం బడ్జెట్ లో కంటే అదనంగా రూ.45.52 కోట్లు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు అంగీకరించారన్నారు.

ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డైట్ ఛార్జీలకు రూ.135 కోట్లు చెల్లించారని, ఇప్పుడు అదనంగా రూ.45.52 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాస్మోటిక్ ఛార్జీలకు బడ్జెట్ లో రూ.11 కోట్లు కేటాయించగా, అదనంగా రూ.21.60 కోట్లు మంజూరుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని మంత్రి సవిత తెలిపారు. ట్యూటర్ల పారితోషకానికి బడ్జెట్‌లో కోటి రూపాయలు కేటాయించగా, ఇప్పుడు రూ.3.20 కోట్లు అదనంగా చెల్లించడానికి ఆదేశించారన్నారు.

గతంలో నిర్మాణం ప్రారంభించి 80 శాతం పనులతో అసంపూర్తిగా నిలిచిపోయిన 5 బీసీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణానికి తక్షణమే రూ.85 కోట్లు విడుదల చేయాలని ఆర్థికశాఖను సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. ఇలా గత బడ్జెట్ కంటే అదనంగా 155.32 కోట్లు చెల్లిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని మంత్రితెలిపారు.

### బీసీ స్టడీ సర్కిల్‌కు అమరావతిలో 5 ఎకరాలు

బీసీ అభ్యర్థుల కోసం ఇటీవల విజయవాడలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ప్రారంభమైన నేపథ్యంలో...రాజధాని ప్రాంతం అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్‌కు శాశ్వత భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందిని మంత్రి తెలిపారు. ఈ భవనం కోసం అమరావతిలో 5 ఎకరాలు కేటాయింపునకు ప్రతిపాదనలు పరిశీలిస్తామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారన్నారు. విజయవాడలో ప్రారంభించిన సివిల్స్ కోచింగ్ సెంటర్‌ను పకడ్బందీగా నడపాలని, ఉత్తమ ఫలితాలు రాబట్టాలని బీసీసంక్షేమ శాఖాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు.

### ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 చెల్లింపు

కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పుల కోసం రూ.254.48 కోట్లు చెల్లించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.31.51 కోట్లు, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.222.97 కోట్లను కేంద్ర, రాష్ట ప్రభుత్వ వాటాలుగా సింగిల్ నోడల్ అకౌంట్ కు బదిలీ చేయాలని సీఎం ఆదేశించారన్నారు.

### ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు

రాష్ట్రంలో తొలి విడతగా 104 బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు పచ్చజెండా ఊపారని మంత్రి తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ ద్వారా ఆంగ్ల భాషా నైపుణ్యం పెంచడంతో పాటు విషయ పరిజ్ఞానం పెంపుదలకు ఈ రిసోర్సు సెంటర్లు ఎంతో ఉపయోగపడనున్నాయన్నారు. ఈ నెలాఖరులోగా ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.

### 5 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు

రాష్ట్రంలో అసంపూర్తిగా 80 శాతం పనులతో నిలిచిపోయిన అయిదు బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు తక్షణమే రూ.85 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రితెలిపారు.. తక్షణమే నిర్మాణాలు పూర్తి చేసి, వాటిని వినియోగంలోకి తీసుకోవాలని స్పష్టంచేశారన్నారు.

### మరిన్ని అంశాలు :

- 2014–19 మధ్య ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ.45.54 కోట్ల బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- నిర్మాణంలో ఉన్న మూడు బీసీ భవనాలను పూర్తిచేయడానికి రూ.10.12 కోట్లు విడుదల చేశామని, తక్షణమే ఆ భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకోవాని ఆదేశించారు.
- ఇప్పటికే రూ.18 కోట్లు కేటాయించిన వసతి గృహాల్లో వంట సామాగ్రి, ఇతర వస్తువుల కొనుగోలు చేయాలి.
- జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ కులాల కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి గల అవకాశాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం.
- విడుదల చేసిన రూ.13.10 కోట్లతో వెంటనే వసతి గృహాల మరమ్మతులు చేపట్టాలి.
- బీసీ రక్షణ చట్టం, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యసాధ్యాల కోసం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటుకు ఆదేశించిన సీఎం చంద్రబాబు .
- బీసీ యువతను, మహిళలను ఎంఎస్ఎంఈ ద్వారా పారిశ్రామిక వేత్తలుగా రూపొదించడానికి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి ఆర్థిక చేయూత ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- కాపు భవనాలను పూర్తి చేయడానికి రూ.5.41 కోట్లు విడుదలకు అంగీకరించిన సీఎం చంద్రబాబు
- ఈడబ్ల్యూఎస్‌లో ఉన్న బీపీఎల్ కుటుంబాలను అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్న సీఎం చంద్రబాబు
- ఏపీ బ్రాహ్మణ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ మాదిరిగా ఇతర ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్లకు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేసి వ్యక్తిగత, గ్రూపు రుణాలు అందించాలి.
- గుంటూరులోని బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చెందిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్రాహ్మణుల అభివృద్ధికి, సంక్షేమానికి వినియోగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రిసవిత తెలిపారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన

- ఉన్నత విద్యారంగానికి బడ్జెట్లో రూ.23 26 కోట్లు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

**రామచంద్రపురం:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ, ఉన్నత విద్యకు బడ్జెట్లో రూ.2,326 కోట్లు కేటాయించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలో చింతపల్లి సూరన్న నగర్ లోని శ్రీమతి ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్ ను మంత్రి సుభాష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హైస్కూల్ ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి, ఆహారాన్ని తిని రుచి చూశారు.

ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాబోధన ఉండాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. ముఖ్యంగా హైస్కూల్లో పచ్చదనం,పరిశుభ్రత, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు సత్ప్రవర్తన, మంచి అలవాట్లు వచ్చేలా ఉపాధ్యాయులంతా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణానికి, వంటశాల ఆధునీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరంలో 75% హాజరు ఉన్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలవుతుందని అన్నారు.



విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురి కాకుండా, వారి మానసిక ఉల్లాసానికి వ్యాయామం, ధ్యానం, మానసిక ప్రశాంతత దిశగా విద్యాబోధన ఉండాలన్నారు. సమాజం పట్ల విద్యార్థులు సత్ ప్రవర్తన, బాధ్యతతో మెలిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన, వారి తల్లిదండ్రుల పైన ఉందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని అన్నారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను మంత్రి సుభాష్ సమస్యలు అడిగి, వారితో సంభాషించారు. విద్యా పరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024


Curd Rice wrong Entry
Srivari Naivedyam
Srivari Naivedyam
Block 4, Sannidhanam, Tirumala, Tirupati, Andhra Pradesh, 517507
DINE IN : 241215MESV / 1732
Staff : prasad
Date : 15-Dec-2024 01:00 PM
Table # : 25

| Item Name | Qty | Price | Total |
|---|---|---|---|
| Fried Rice | 1 | 349 | 349 |
| ~~Curd Rice~~ | 1 | ~~69~~ | ~~69~~ |

Subtotal 418
CGST @ 2.5% 10.45
SGST @ 2.5% 10.45
Grand Total 439
Thanks for using Summer :)
Bill Printed On :: 15-12-2024 13:25:35



# కొండెక్కిన నిబంధనలు

(మొదటిపేజీ తరువాయి..)

మూసేసినట్లు వాట్సాప్ సందేశం పంపించారు.

అసలు నిర్దేశించిన తేదీ ప్రకారం డిడి చెల్లించకుండానే హెూటల్ ప్రారంభించడం ఏమిటి తేదీ దాటిన డీడీని అధికారులు తీసుకోవడం ఏమిటి మరి ఈఓ అందుకు అనుమతి ఇస్తే ఇక టెండరు నోటిఫికేషన్లు ఎందుకు అసలు ప్రారంభించిన కొద్దినెలలకే ఆ హెూటల్‌ను మూసేయడమేమిటి అంటే టీటీడీ లోని సంబంధిత విభాగాలు, తమ పని తాము చేయడం లేదా పక్కనే ఉన్న నాలుగువేల చదరపు గజాల స్థలాన్ని ఆక్రమించుకుంటే టీటీడీ రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారన్నది భక్తుల ప్రశ్న.

కాగా.. తిరుమలపై విశాఖ పీఠాధిపతి నిర్మించిన మఠంలో

## టూరిజం హెూటళ్ల లీజు సంగతేమిటి?

కాగా తిరుమలపై ఉన్న మూడు టూరిజం హెూటళ్ల లీజుపై 'హైదరాబాద్ స్థాయిలో చర్చలు' జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రి రోజా హయాంలో బెంగళూరుకు చెందిన వ్యాపారికి టూరిజం హెూటల్‌ను, 5 కోట్లు తీసుకుని లీజుకు ఇచ్చారని అప్పట్లో ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు కూడా తమకు అదే రేటు ఇవ్వాలన్న చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో కొందరు పెద్దతలల పాత్ర ఉన్నట్లు చెబుతున్నారు.



అక్రమ కట్టడాలు జరిగాయంటూ గతంలో హడావిడి చేసిన ఓ జనసేన నేత, ఈ హెూటల్‌లో అనధికార భాగస్వామిగా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నేత అందులో పెట్టుబడి పెట్టకపోయినా, అనుమతులు, టీటీడీ వారితో సంబంధాల కోసం సదరు యాజమాన్యం.. ఆయనకు కొంత వాటా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

## పెద్దల పెంట్‌హౌస్‌లపై రణమా.. రాజీనా...?

కొండపై నిర్మించే ఏ కట్టడమైనా అది స్వామివారిదే. అంటే పూర్తిగా టీటీడీకే చెందుతుంది. ప్రైవేటు ఆస్తులకు కొండపైన స్థానం లేదు. కానీ జగన్ జమానాలో కొండపై కొలువు తీరి, అంతా తానయి నడిపించిన ఈఓ ధర్మారెడ్డి హయాంలో ఆ నిబంధనను తిరగరాశారు. ఆ ప్రకారంగా తిరుమలపై బడా బాబులు నిర్మించిన 15 గెస్ట్‌హౌస్‌లపైన ఉన్న పెంట్‌హౌస్‌ల నిర్వహణను వారికే ధారాదత్తం చేసింది.

ఫలితంగా ఆ ఫ్లోర్లు నిర్మించిన దాతలకు పైన ఒక పెంట్‌హౌస్‌ను శాశ్వతంగా.. అంటే టీటీడీతో సంబంధం లేకుండా పవర్‌ఆఫ్ అటార్నీ లాంటిది ఇచ్చేశారన్నమాట. సహజంగా ఎంత పెద్ద దాతకయినా ఏడాదికి 30 సార్లు మాత్రమే, వారు నిర్మించి ఇచ్చిన గెస్ట్‌హౌసులు వాడుకోవాలి. కానీ ధర్మారెడ్డి జమానాలో మాత్రం.. పైన నిర్మించుకున్న పెంట్‌హౌస్‌లపై టీటీడీకి ఎలాంటి పెత్తనం లేదు. ఏడాది పొడవునా, దాతలు ఎవరికైనా ఇచ్చుకోవచ్చు.

పెంట్‌హౌసులంటే అట్టాంటి ఇట్టాంటి పెంట్‌హౌసులు కాదు. స్టార్ హెూటల్‌ను తలదన్నే సౌకర్యాలుంటాయి అందులో! వాటిని నిర్మించిన బడా బాబులు.. తమ కంపెనీల ఉన్నతికి పనికివచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపిఎస్‌లకు, పైరవీకారులకు మాత్రమే వాటిని ఇస్తుంటారు. చివరకు ప్రధాని, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు కూడా ఆ పెంట్‌హౌస్‌లోనే దిగుతున్నారంటే.. బడా బాబుల పలుకుబడి ఏ స్థాయిలో ఉందో అర్ధం చేసుకోవచ్చు.

అలాంటి 15 పెంట్‌హౌస్‌లపై నిర్మించిన 15 గెస్ట్‌హౌసుల్లో మీడియా అధిపతులు, కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలవి ఉన్నాయి. ఇప్పుడు బీఆర్ నాయుడు చైర్మన్‌గా ఉన్న బోర్డు వాటిని స్వాధీనం చేసుకుని, టీటీడీకి అప్పగిస్తుందా లేక బడా బాబులతో మనకెందుకని.. జగన్ జమానాలో ధర్మారెడ్డి గారి




విధానాలనే అమలుచేస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

అయితే పెంట్‌హౌసులు నిర్మించిన బడాబాబులు కొందరు, ఇప్పటికే పెద్దతలలతో 'మాటముచ్చట' పూర్తి చేశారన్న ప్రచారం జరుగుతోంది. నిజంగా తిరుమలపై జగన్ సర్కారు విధానాలను సమూలంగా మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే.. ఆ పెంట్ హౌసులను టీటీడీ స్వాధీనం చేసుకోవాలి. లేదంటే జగన్ విధానమే సరైనదని భక్తులు భావించక తప్పదని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. నిజానికి వాటిని స్వాధీనం చేసుకుంటే, ప్రధాని, కేంద్రమంత్రులు, సీఎం, మంత్రులు బడా బాబుల దయాధర్మంపై ఆధారపడవలసిన అవ సరం ఉండదు. ఆ సంబంధాలను అడ్డుపెట్టుకునే బడా బాబులు ఇకపై తమ వ్యాపారాభివృద్ధికి వీఐపీలను వాడుకునే అవకాశమూ ఉండదు. మరి బోర్డుది రణమా రాజీనా అన్నది చూడాలి.

## ధర్మారెడ్డి 'మాఫీ బకాయిలు' వెలికితీస్తారా?

కాగా కొండపై షాపులు, హెూటళ్ల లీజుకు సంబంధించి బకాయిపడ్డ వ్యాపారులను నాటి ఏఈఓ ధర్మారెడ్డి.. బహు దొడ్డమనసుతో వదిలేశారన్న విమర్శలు అప్పట్లో వినిపించేవి. ఆ రకంగా దాదాపు 9 కోట్ల రూపాయల బకాయిలు మాఫీ చేశారన్న ఆరోపణలొచ్చినా, నాటి సర్కారు పట్టించుకోలేదు. ఇప్పుడు కొత్త పాలకవర్గం బకాయిలున్నవారికి మళ్లీ నోటీసులిచ్చి, బకాయిలు రాబడతుందా లేదా అన్నది చూడాలి. ఇప్పుడు మూసివేసిన హెూటల్‌ను.. వైసీపీ జమానాలో లీజుకు తీసుకున్న ప్రముఖుడు చెల్లించాల్సిన బకాయిలను కూడా, పాత పాలకవర్గం మాఫీ చేసిందన్న ఆరోపణలు లేకపోలేదు.


OFFICE OF THE EXECUTIVE OFFICER
T.T.DEVASTHANAMS :: TIRUMALA
"PROCEEDINGS"

The highest bid amount of Rs.23,20,000/- quoted by M/s. Marvel Hospitality Services Pvt. Ltd., 4th Floor, Flat No.404, MYM Estates Thakur Mansion lane, Somajiguda, Hyderabad is accepted and the license is awarded to run Sannidhanam Big Canteen, Sannidhanam Rest House area, Tirumala on "As it is Where it is Basis" for a period of 3 years on payment of monthly license fee of Rs.23,20,000/- (Rupees twenty three lakh and twenty thousand only) plus GST @ 18% subject to adhering terms and conditions of TTD.

Occupation Report

03/12/2024
9866992522


ON DEMAND PAY
One Crore Sixty Four Lakh Twenty Five Thousand Six Hundred Only
RUPEES 16425600.00
Name of Applicant MARVEL HOSPITALITY SERVICES PR
STATE BANK OF INDIA

## 'పింక్ పింక్‌డైమండ్'ను వదిలేస్తారా?


చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు జరిగిన ఎన్నికల ముందు.. వైసీపీ ఎంపి విజయసాయిరెడ్డి స్వామివారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని బాంబు పేల్చి, హిందువుల మనోభావాలను రెచ్చగొట్టారు. అప్పటి ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు కూడా దానికి వకాల్తా ఇచ్చారు. దానిపై ఆగ్రహించిన నాటి టీటీడీ పాలకవర్గం విజయ సాయిరెడ్డిపై పరువునష్టం దావా వేసింది. అందుకోసం 2 కోట్ల రూపాయలను కోర్టుకు చెల్లించింది. తర్వాత ఎన్నికల్లో వైసీపీ దానిని ఓ ప్రధానాంశంగా మార్చేసి, చంద్రబాబును ఓడించడంలో ఆ అంశాన్ని అస్త్రంగా సంధించారు.

జగన్ సీఎం అయిన తర్వాత ఏఈఓగా వచ్చిన ధర్మారెడ్డి.. అసలు స్వామివారికి పింక్‌డైమండే లేదని, మీడియా సమక్షంలో కుండబద్దలు కొట్టారు. అంటే చంద్రబాబు వ్యక్తిత్వ హననం చేసి, ఆయనపై బట్టకాల్చి నెత్తిన వేసినట్లు ధర్మారెడ్డి మాటలు స్పష్టం చేశాయి. అంతకుముందు టీటీడీ బోర్డు, విజయసాయిరెడ్డిపై వేసిన పరువునష్టం దావా కేసు ఏమైందో తెలియదు. ఈలోగా ఎన్నికలు వచ్చి కూటమి విజయం సాధించింది.

మరి ఇప్పుడు భక్తుల డబ్బుతో చెల్లించిన ఆ 2 కోట్లు ఎవరి నుంచి వసూలు చేస్తారు విజయసాయిరెడ్డిపై పరువునష్టం కేసును మళ్లీ తిరగతోడతారా లేక 'మంచి ప్రభుత్వం' కాబట్టి.. కక్ష –కార్పణ్యాలు లేకుండా.. 'క్రిస్మస్ కానుక'గా విజయ సాయిరెడ్డిని విడిచిపెట్టి, కరుణామయుడి అవతారం ఎత్తుతారా అన్నది చూడాలి.

'ఇప్పుడు బోర్డు మళ్లీ ఆ కేసును పరుగులు పెట్టించవచ్చు. ఎందుకంటే అందులో 2 కోట్ల రూపాయల భక్తుల డబ్బు ఉంది. పైగా బోర్డు కూడా పరువునష్టం దావాను ఉపసంహరించుకోలేదు. ఒకవేళ ఉపసంహరించుకున్నా, కొత్త బోర్డు తీర్మానం చేసి మళ్లీ ఆ కేసును లైవ్‌లోకి తీసుకురావచ్చ'ని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఒకరు వ్యాఖ్యానించారు.

నిజానికి చంద్రబాబునాయుడు వ్యక్తిగత పరువును, టీడీపీ ప్రతిష్ఠను దెబ్బతీసిన పింక్‌డైమండ్ ఆరోపణను తేల్చకపోతే.. అది జీవితాంతం చంద్రబాబుకు మచ్చగా మారే ప్రమాదం ఉంది. గతంలో ఆయన వ్యవసాయం దండగ అని అనకపోయినా, అన్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రచారం చేసి టీడీపీ ఓటమికి కారణమయింది. దానిని ఆయన ఇప్పటికీ కదుక్కుంటూనే ఉన్నారు. రేపు పింక్‌డైమండ్ వ్యవహారం కూడా అలాగే మారుతుంది. టీటీడీ చైర్మన్ దీనిపై ఎలాంటి చొరవ తీసుకుంటారో చూడాలని అటు మంత్రులు, పార్టీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.


Extension of Time period for payment of SD and occupation of the premises

Revenue Section, Tirumala 08:13
To: Me

Hi,

As per your request, the extension of time period was examined and permitted. Hence, you are requested to pay the Security Deposit amount on 23/07/2024 and occupy the premises. If not, the EMD amount will be forfeited.

Thanks & Regards
AEO(P&R)

Exte....pdf

## టీటీడీకి ఆర్టీఐ ఎందుకు వర్తించదు?

ప్రధానంగా టీటీడీకి ఆర్టీఐ చట్టం ఎందుకు వర్తించదని నాటి టీడీపీ నేత, ఇప్పటి కార్పొరేషన్ చైర్మన్ ఒకరు అప్పట్లో ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పట్లో ఆయన టీటీడీ వ్యవహారాలు, కొండపై జరుగుతున్న అవకతవకలపై విరుచుకుపడేవారు. నిజానికి తిరుమలలో స్వామివారి సేవలు, కైంకర్యాలు మినహా.. అడ్మినిస్ట్రేటివ్, బోర్డు తీర్మానాలు తెలుసుకునేందుకు ఆర్టీఐ ఎందుకు వర్తించదన్న దానిపై, ఇప్పటివరకూ ఎవరి వద్దా సమాధానం లేదు. దేశంలో ఒక్క రక్షణ శాఖ వ్యవహారాల్లో తప్ప, మిగిలినవి ఏవీ రహస్యాలు కాదు.

సుప్రీంకోర్టును కూడా ఆర్టీఐ పరిధిలోకి చేరిస్తే.. టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలు అంత గోప్యంగా ఉండాల్సిన అవసరం ఏమిటన్నది ఎవరికీ అంతుపట్టదు. భక్తులకు తాము సమర్పించిన కానుకలు ఏమవుతున్నాయని తెలుసుకునే హక్కు ఉండదా అసలు ఎలాంటి అవకతవకలు జరగనప్పుడు, కొండపై అంతా ధర్మారెడ్డి లాంటి ధర్మాత్ములే కొలువుదీరినప్పుడు,ఆర్టీఐకి భయపడాల్సిన పనేమిటన్నది భక్తులు, సమాచారహక్కు చట్ట కార్యకర్తల ప్రశ్న.సో కొత్త పాలకవర్గం.. టీటీడీ అడ్మినిస్ట్రేటివ్, బోర్డును ఆర్టీఐ పరిధిలోకి తీసుకువస్తుందో లేదో చూడాలి.

## కొండపై 'సాయి' మహిమ

(మొదటిపేజీ తరువాయి..)

ప్రైవేటు వ్యక్తుల జేబుల్లోకి వెళుతుంది. హాకర్స్‌కు స్థలం కేటాయింపులతో, పరోక్షంగా లక్షల్లో లాభం ఉంటుందన్నది బహిరంగ రహస్యం. ఇందులో ఎవరి వాటాలు వారివే. ఇది కొన్నేళ్లుగా జరుగుతున్న సంప్రదాయమే. వైసీపీ జమానాలో తిరుమలలో వీటిపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డికి పట్టుండేది. వారి ప్రధాన అనుచరులు సూచించిన వారికే, వాటిని కేటాయించేవారు. ఇక మాజీ మంత్రి రోజా జమానాలో.. బెంగళూరుకు చెందిన ఒక కాంట్రాక్టరుకు టూరిజం హెూటల్ దక్కినందుకు, కోట్ల రూపాయల ముడుపులు మారిన ఆరోపణలు మీడియాలో వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

ఇప్పుడు అధికారం మారిన నేపథ్యంలో వచ్చిన కొత్త బోర్డును, ప్రసన్నం చేసుకునేందుకు అప్పుడే పైరవీకారులు రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో 'సాయి'మహిమలు వెలుగుచూస్తుండం, విమర్శలకు దారితీస్తోంది. పేరుకు 'సాయి మహిమ' అయినప్పటికీ, అసలు మహిమలన్నీ 'పితృదేవుడి'దేనన్న ప్రచారం భారీగా సాగుతోంది. నిజం నారాయణుడికెరుక.

# మైనార్టీల సంక్షేమానికి ఆద్యుడు చంద్రబాబు

- గజినీ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్
- ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఏపీ సర్వనాశనం
- చంద్రబాబుకు మైనార్టీలందరూ అండగా నిలవాలి
- క్రిస్మస్ తేనేటి విందులో మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ, మహానాడు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లోని మైనార్టీల సంక్షేమానికి విప్లవాత్మక రీతిలో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసి మైనార్టీల సంక్షేమ ఆద్యుడిగా, మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పాస్టర్లు, ఫాదర్లు, క్రైస్తవులు తేనేటి విందుకు హాజరయ్యారు.




ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ చర్చిల నిర్మాణానికి నిధులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రకటించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. అప్పట్లో హైదరాబాదులో మైనార్టీ వర్గానికి చెందిన సిక్కులకు కూడా గురుద్వారా నిర్మించిన ప్రభుత్వం టిడిపి దేనిని అన్నారు. మైనార్టీ వర్గాలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు తదితర వారందరి సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేశామని అన్నారు. విదేశీ విద్య, నైపుణ్య అభివృద్ధి పథకాలను మైనార్టీల ఆర్థిక పురోభివృద్ధికి, విద్యోన్నతికి అమలు చేసి మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా చంద్రబాబు చేసిన కృషిని మంత్రి ఫరూక్ వివరించారు.

## గజినీకంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గజినీ మహమ్మద్ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగనేనని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కడపలో హజ్ భవనానికి రూ. 24 కోట్లు ఇచ్చి నిర్మాణం పూర్తి చేస్తే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా సొంత జిల్లాలో హజ్ భవనాన్ని ఐదేళ్లుగా జగన్ పట్టించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరిందని మండిపడ్డారు. ఇది గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన కు నిదర్శనమని, సిగ్గుచేటని అన్నారు. టిడిపి ప్రభుత్వం 945 చర్చిల నిర్మాణానికి రూ. 70 కోట్లు ఖర్చు చేస్తే, గత ప్రభుత్వం కేవలం 84 చర్చిలకు రూ.5 కోట్లు మాత్రం ఖర్చు చేసిందని అన్నారు. మౌజాన్లకు గౌరవ వేతనం ఇచ్చిన తరహాలోనే చర్చిల పాస్టర్లకు కూడా గౌరవ వేతనం ఇవ్వడం ప్రారంభించిన ఘనత చంద్రబాబు దేనిని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో షాదీ ముబారక్, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక లాంటి పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేశారన్నారు.

హజ్ యాత్రకు రాయితీపై ముస్లింలను ఏ విధంగా పంపడం జరిగిందో, అదే తరహాలో క్రైస్తవులను కూడా జెరూసలేముకు పంపిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనిని, గత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందో క్రైస్తవ సోదరులు ఆలోచించాలని అన్నారు. రూ. పది లక్షల కోట్లు అప్పులోకి రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో నెట్టారని, అప్పుకు వడ్డీ, అసలు కట్టేందుకు, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారని అన్నారు. తీవ్ర సంక్షేమంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు, రాష్ట్రం బాగుపడేందుకు, ప్రజలు బాగుపడేందుకు మాలో, మీలో కూడా మార్పు రావాలని, పనిచేసే వారికి అండగా నిలబడాలని, నూతన సంవత్సరంలో నూతన వరవడితో ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం రూ 4,300 కోట్లతో బడ్జెట్లో కేటాయించిందని, ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, ఇదే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఫరుక్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 8,700 మందికి పైగా పాస్టర్లకు టిడిపి ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. త్వరలో నిలిచిపోయిన గౌరవ వేతనం చెల్లింపులను పునరుద్ధరించేందుకు బడ్జెట్లో పెట్టారన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో సుభిక్ష పాలన, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, ప్రభుత్వానికి, సంక్షేమ పథకాల అమలుకు క్రైస్తవులందరూ జీసస్‌ను ప్రార్థించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024

# కాంగ్రెస్, బీజేపీ భాయ్ భాయ్

- రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ
- ప్రతీకార పాలనకు తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలతో కలిసిన తర్వాతే కేటీఆర్ పై కేసు నమోదు
- ప్రజల దృష్టి మళ్లించడానికే తెరమీదికి అల్లు అర్జున్ వ్యవహారం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యాచరణ
- భూభారతితో భూ భద్రత ఉండదు
- మీడియాతో చిట్ చాట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పని చేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు.

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. "తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది" సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్ ను టార్గెట్ చేశారని చెప్పారు.

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్... పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు.

ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు.

కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అని విలేకరులు అడగగా.... తను కేవలం జగిత్యాల కే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరువేరు కాదని, కలిసే పని చేస్తాయని చెప్పారు.

# అన్నదాతను ఆదుకుందాం..

దేశానికి వెన్నెముక రైతు. అటువంటి రైతుకుటుంబము నుండివచ్చి ప్రధాని పదవిని అలంకరించిన చరణ్ సింగ్ జయంతిని (డిసెంబర్ 23) జాతీయ వ్యవసాయదారుల దినోత్సవంగా(కిసాన్ దివస్ ) జరుపుకుంటోంది మనదేశం.

ప్రజలందరి ఆకలి బాధను తొలగించే దైవాలు రైతులు. నేలతల్లినినమ్ముకొని, పలురకాల ప్రతికూల పరిస్థితులను



తట్టు కుంటూ, శ్రమించి పంటలను పండించిదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తారు మన వ్యవసాయదారులు. ఒకప్పుడు అందరి వృత్తీ వ్యవసాయమే. కానీ, ఇప్పుడు పది మందికీ అన్నం పెట్టే రైతన్నలు కరువైయ్యారు. దేశం ఎంత అభివృద్ధి చెందినారైతుల కష్టాలు మాత్రం తగ్గడం లేదు.

మనది ప్రాథమికంగా వ్యవసాయ దేశం. ఇందులో మహిళలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే రాను రాను వ్యవసాయానికి యువత దూరం అవుతున్నారు. ఫలితంగా వలసలు పెరుగుతున్నాయి. ఈ ఏడాది సుస్థిర ఆహార భద్రత, ఆధునిక వ్యవసాయ పద్ధతిలో స్థిరమైన వ్యవసాయాన్ని నిర్మించడం అనే థీమ్ తో జాతీయ వ్యవసాయ దినోత్సవం జరుపుతున్నారు.

మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే జమీందారీ చట్టం రద్దు అయింది. కౌలుదారీ చట్టం వచ్చింది. రైతులను వడ్డీవ్యాపారుల కబంధ హస్తాల నుండి విడిపించి వారికి బ్యాంకు ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టేలా చేయడం వెనుక చరణ్ సింగ్ నిర్వహించిన రైతు ఉద్యమాలున్నాయి. రైతుల గురించి, వ్యవసాయం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చరణ్‌సింగ్ దేశ ప్రధాని అయినపుడు రైతాంగం ఆనంద పడింది.

అయితే ఆయన పార్లమెంట్‌ను ఎదుర్కోలేకపోయి తాత్కాలిక ప్రధానిగానే 1980వ సంవత్సరము పదవి నుండి తప్పుకోవాల్సి వచ్చింది. చరణ్ సింగ్ రైతునాయకుడిగానే 1987 మే 29న మరణించారు.రైతులకు ఆయనచేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని కిసాన్ దివస్‌గా ప్రకటించింది.పంటలు పండించడానికి వారు పడే శ్రమకు గుర్తింపు లేక, చేసిన అప్పులు తీర్చలేక అత్మహత్యలు చేసుకుంటున్న రైతన్నను కాపాడేందుకు మన మందరం నడుం బిగించాలి.

రైతులకు సీలింగ్ మరియు మిగులు భూములని పంపిణీ చేయడం, వ్యవసాయ భూములను, వేరే అవసరాలకు వినియోగించకుండా ఉండటం, పంటల బీమాను సమర్ధవంతంగా అమలు చేయడం, పండిన పంటలకు మంచి మద్దతు ధర ఉండేట్లు చూడటం, రైతులకు వడ్డీ భారం తగ్గించడం వంటి స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల అమలుతోనే అన్నదాతలను ఆదుకోవడం సాధ్యం అవుతుంది.

**- యం.రాం ప్రదీప్**
జెవివి సభ్యులు,తిరువూరు
9492712836

# క్రైస్తవ మతమార్పిడి మాఫియా కేంద్రాలుగా తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు

- వీహెచ్‌పి జాతీయ అధికార ప్రతినిధి డా.రావినూతల శశిధర్



**హైదరాబాద్,**
తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల కేంద్రంగా నడుస్తున్న క్రైస్తవ మతమార్పిడి మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు టిజిఆర్‌జేసీ సెక్రెటరీ సీహెచ్ రమణ కుమార్‌ని కలిసి వీహెచ్‌పి జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

హనుమకొండ జిల్లా పరిధిలోని హాసన్ పర్తి కళాశాలలో ప్రిన్సిపల్ ఇందుమతి మతమార్పిడి మాఫియాను కొనసాగిస్తున్నారని, విద్యార్థినులను వేధింపులకు మరియు ప్రలోభాలకు గురిచేసి మతం మారుస్తుందని, బాలికల రెసిడెన్షియల్ కళాశాలలోకి బయటి నుండి క్రైస్తవ ఫాదర్‌లను రప్పించి మత మార్పిడి జరిపిస్తున్నారని రమణకుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. 21 సంవత్సరాలుగా ఒకే దగ్గర తిష్ఠవేసిన ప్రిన్సిపల్ ఇందుమతి వ్యవస్థలన్నింటిని తనకు అనుకూలంగా మలచుకొని, హసన్ పర్తి బాలికల రెసిడిన్షియల్ కళాశాలను చర్చిగా మార్చిందని, మతం మారడానికి ఇష్టపడని విద్యార్థినులపై జరుగుతున్న వేధింపులు బరించలేక అనేకమంది విద్యార్థినులు తమ చదువులు మధ్యలోనే వదులుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

ప్రిన్సిపల్ భౌతిక వేధింపుల కారణంగా విద్యార్థినులు తీవ్ర భయంలో ఉన్నారని కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. పై విషయాలకు సంబంధించిన వీడియోలు, ఫోటోల సాక్ష్యాలను సెక్రటరికి సమర్పించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి టిజిఆర్‌జేసీ కేంద్రంగా సాగుతున్న మతమార్పిడులు అరికట్టాలని, ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో విఫలమైతే వీహెచ్‌పి ప్రత్యక్ష కార్యచరణకు సిద్దమవుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రుణమాఫీ అని పెట్టడం కంటే..
# వడ్డీమాఫీ అంటే బాగుండేదేమో?

- 2023 యాసంగి రైతుబంధు 7600 కోట్లు ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా?
- 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా ?
- ఎరువులు ఉచితంగా పంపిణీ చేస్తాము అని మాయమాటలు చెప్పింది ఎవరు ?
- బీఆర్ఎస్‌పై విరుచుకుపడిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**హైదరాబాద్:** రుణమాఫీ, రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్న బీఆర్ఎస్ పిలుపుపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విరుచుకుపడ్డారు. ఆ సందర్భంగా ఆయన గత బీఆర్ఎస్ సర్కారు రుణమాఫీ ఎంతమందికి ఎగ్గొంటిదో వివరాలు వెల్లడించారు.

ఇంకా తుమ్మల ఏమన్నారంటే.. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా రైతు సంక్షేమానికి ప్రత్యక్షంగా బడ్జెట్‌లో 35 శాతం ప్రకటించి ఖర్చు చేసినందుకా ఈ ప్రభుత్వాన్ని మీరు నిలదీయమనేది? రైతుబంధు పథకంలో 2019 -20 సంవత్సరంలో రెండు పంటకాలాలలో మీరు పూర్తిగా డబ్బులు చెల్లించని మాట వాస్తవం కాదా? 2023 యాసంగి రైతుబంధు 7600 కోట్లు ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా!

రైతుబంధు పేరు చెప్పి అన్ని పథకాలకు వ్యవసాయ యాంత్రీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి మరెన్నో పథకాలను అటకెక్కించి, రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలైన రాష్ట్ర కృషి వికాస్ యోజన, జాతీయ ఆహార భద్రత మిషన్, నిధులు కూడా దాదాపు 3005 కోట్లు రాకుండా చేసి తెలంగాణ రైతుల సంక్షోబానికి కారణమైన మీరా ఈ ప్రభుత్వాన్ని నిలదీయమని చెప్పేది!

పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ కూడా చెల్లించక చేతులెత్తేస్తే, ఈ ప్రభుత్వం గత బకాయిలు చెల్లించి, వాటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్న ఈ ప్రభుత్వానికా మీరు నిలదీయమని చెప్పేది? మీరు చేసిన రుణమాఫీ 2014, 2018 పై రైతుల వద్దకు వెళ్ళి ఆడగగలరా? అసలు ఆ పథకాలు రుణమాఫీ అని పెట్టడం కంటే వడ్డీ మాఫీ అంటే బాగుండేదెమో!

2018 రుణమాఫీలో 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా ? వారి పదవి కాలంలో పంట నష్టం సంభవించినపుడు నష్ట పరిహారం సంగతి అటుంచి, కనీసం రైతులను పరామర్శించని వారు, వారి %మీొూ%లను, అధికారులను కూడా అటువైపు వెళ్లొద్దని ఆదేశించిన వారు, అధికారంలోకి వచ్చిన పది నెలలలోనే రెండు విడతలు, నెల రోజుల్లోనే పంట నష్ట పరిహారం చెల్లించిన ఈ ప్రభుత్వాన్నా మీరు వేలెత్తి చూపెట్టేది?

పంట నష్టపరిహారం కోసం రైతులు హైకోర్టు గడప ఎక్కించాల్సిన పరిస్థితి సృష్టించింది మీరు కాదా ? హడావిడిగా పథకాలను ప్రకటించడం, తర్వాత దానీ ఊసే ఎత్తకపోవడం గత ప్రభుత్వ నైజం కాదా? ప్రగతి భవన్ లో రైతులను పిల్చి సమావేశపరిచి ఎరువులు ఉచితంగా పంపిణీ చేస్తాము అని మాయమాటలు చెప్పింది ఎవరు ?

వరి వేస్తే ఉరి అని, మొక్కజొన్న వద్దు అని, సన్నాలు సాగు చేయమని, పత్తి వద్దని మీకు ఏది తోస్తే అది చెప్పి, ఏ ఒక్క సందర్భంలో కూడా మద్దతు ధర కల్పించి రైతులని ఆదుకున్న పాపాన పోనీ వైనం మీదైతే, ఈ సంవత్సర కాలంలోనే దాదాపు 695 కోట్లు వెచ్చించి, పత్తి, వరే కాకుండా రైతు పండించిన ప్రతీ పంటకు మద్దతు ధర కల్పిస్తూ, ఎకరానికి మీరు పెట్టిన పరిమితులను కూడా, పెరిగిన దిగుబడుల ఆధారంగా పెంచుతూ, కొనుగోలు చేస్తున్న మమ్మలనా మీరు నిలదీయమనేది?.

సన్నాలకు 500 రూపాయలు బోనస్ ప్రకటించి, సన్నాలు సాగు చేస్తున్న రైతుకు ఎకరాకి అదనముగా రూ. 8000 నుండి రూ.12000 పొందేట్లు చేసి, రైతు అనేవారు ఏ సాయం కోసం చూడకుండా వాళ్ళ కాళ్లపైన వారు గర్వంగా నిలబడేట్టు చేస్తున్నది మా ప్రభుత్వం అన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారా ?

గతంలో పామ్ఆయిల్ గెలల ధర తగ్గినప్పుడు ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి రైతుల ప్రయోజనాలను పరిరక్షించారా! సంవత్సర కాలంలోనే గెలల ధరను వున్న ధరకు అధికంగా 6500/ రూపాయలు పెంచే విధంగా కృషి చేసినందుక ఈ ప్రభుత్వాన్ని నిలదీయమనేది.

ఉపకులపతులను నియమించకుండా వ్యవసాయ మరియు ఉద్యాన వర్సిటీలను నిర్లక్ష్యం చేసి మీరు కాదా ?నిరపయోగ్యంగా ఉన్న రైతు వేదికను దృశ్య శ్రావణ మధ్యమం ఏర్పాటు చేసి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నిరంతరం శిక్షణ ఇస్తునందుకా ఈ ప్రభుత్వాన్ని మీరు నిందించేది? ఎటువంటి బేషజాలకి పోకుండా రైతు భీమా పథకంలో 1.13 లక్షల రైతులను అదనముగా చేర్చి పథకాన్ని కొనసాగిస్తునందుకా? వ్యవసాయ రంగములో సుస్థిర వృద్ధిని కొనసాగించేటందుకు వీలుగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమం కమిషన్ ఏర్పాటు చేసినందుకా?


# అర్జున్ మామతో మాట్లాడా!

- కూర్చుని మాట్లాడదామని చెప్పా
- టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్
- కాంగ్రెస్ ఇన్చార్జి మున్షీతో అల్లు మామ భేటీ

**హైదరాబాద్:** "నటుడు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డికి ఫోన్ చేశా. ఒకట్రెండు రోజుల్లో కూర్చొని మాట్లాడదామని చెప్పా. అల్లు అర్జున్ మామ కాంగ్రెస్ నేత. ఆయన తనకు మంచి స్నేహితుడ "ని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి వచ్చినప్పుడు తాను మీడియా సమావేశంలో ఉన్నానని, దీంతో మున్షీని కలిసి వెళ్లిపోయినట్లు చెప్పారు. దీపాదాస్ మున్షీతో చంద్రశేఖర్





రెడ్డికి పెద్దగా పరిచయం లేదని, దీంతో తొందరగా మాట్లాడి వెళ్లిపోయారన్నారు. దీంతో తాను ఫోన్ చేశానని, కూర్చొని మాట్లాడుకుందామని చెప్పానన్నారు.

దీపాదాస్ మున్షీని కలిసిన అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, దీపాదాస్ మున్షీ ఉన్నారనే సమాచారంతో ఆయన గాంధీ భవన్‌కు వెళ్లారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లిన సమయంలో మహేశ్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో ఉన్నారు. దీంతో దీపాదాస్ మున్షీని కలిసి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మహేష్ కుమార్ గౌడ్ ఆయనకు ఫోన్ చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, డిసెంబర్ 2024


## హైకోర్టులో మోహన్ బాబుకు చుక్కెదురు

- మోహన్‌బాబు బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు నో
- ఇక అరెస్టే తరువాయి



హైదరాబాద్: హైకోర్టులో నటుడు మోహన్ బాబుకు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీనితో మోహన్‌బాబు అరెస్టుకు లైన్ క్లియర్ అయింది. జల్‌పల్లిలోని తన ఇంటి వద్ద విలేకరులపై దాడి కేసులో మోహన్ బాబు నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో మోహన్ బాబును ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారనే ఊహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. అనారోగ్యంతో ఉన్నందున బెయిల్ ఇవ్వాలని కోరారు. విచారించిన హైకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రస్తుతం మోహన్ బాబు తిరుపతిలో ఉన్నట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు ముందస్తు బెయిల్ కొట్టివేసిన నేపథ్యంలో, పోలీసులు మోహన్ బాబును ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశం ఉంది.

### రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదవకుంటే

## అర్జున్ రియల్ హీరో అయ్యేవాడు

- వివాదాలను కొనసాగించాలని ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదు
- యూపీలో స్వామీజీ ప్రోగ్రాం తొక్కిసలాటలో 100 మంది చనిపోయారు
- పీఎం రిలీఫ్ ఫండ్స్ నుండి కోటి రూపాయలు బాధిత కుటుంబానికి ఎందుకు ఇప్పించలేదు?
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను బీజేపీ జాతీయ నేతల నుండి రాష్ట్ర నేతల వరకు ప్రొలాంగ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. యూపీలో స్వామీజీ ప్రోగ్రాం తొక్కిసలాటలో 100 మంది చనిపోయారు. అక్కడ బీజేపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు.

ఇండస్ట్రీలో సమస్యలు తెలుస్తాయని దిల్ రాజుకు ఫిల్మ్ డేవలప్మెంట్ కార్పొరేషన్ పదవి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి అయింది. ఫిల్మ్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. సీఎం రేవంత్ రెడ్డికి అల్లు అర్జున్‌పై, ఫిల్మ్ ఇండస్ట్రీపై ఎలాంటి కోపం లేదు. వాస్తవాలు ప్రజలకు తెలియాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిండు. మహిళ ప్రాణాలు కోల్పోయి ఉంటే ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నారు.

రాసిచ్చిన స్క్రిప్ట్ ను చదవకుంటే అల్లు అర్జున్ రియల్ హీరో అయ్యేవాడు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. బీజేపీ పురంధేశ్వరి దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదని అంటున్నారు. బండి సంజయ్, పురంధేశ్వరి, అశ్విని వైష్ణవ్, లక్ష్మణ్ పీఎం రిలీఫ్ ఫండ్స్ నుండి కోటి రూపాయలు బాధిత కుటుంబానికి ఎందుకు ఇప్పించలేదు? అల్లు అర్జున్ తప్పులేదని అంటున్నారు. మహిళ చావుకు ఎవరు కారణం? దిల్ రాజ్ ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తి కాబట్టి ఆయన ఇండస్ట్రీలోనే ఉంటాడు. వివాదాలను కొనసాగించాలని ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదు.



### నేటి ప్రాధాన్యాలను బట్టి

## కార్పొరేషన్ల పని తీరు మార్చుకోవాలి

- యాసంగిలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు కొనుగోళ్లు కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల.

హైదరాబాద్: వ్యవసాయ, చేనేత అనుబంధ కార్పోరేషన్ల ఎండీలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సెక్రటేరియట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రైతన్న, నేతన్నల సంక్షేమం దిశగా వివిధ కార్పోరేషన్లు చేపట్టిన కార్యక్రమాలను మంత్రికి అధికారులు తెలిపారు.

ప్రతి కార్పొరేషన్ దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వ్యాపార దృక్పదంతో పని చేయాలని, కార్పోరేషన్ల ఆర్థిక పరిపుష్టితో పాటు, కార్యక్రమాల విస్తరణకు మంత్రి దిశానిర్దేశం చేయడం జరిగింది.

ఉద్యాన శాఖ ద్వారా హైదరాబాద్‌కు 100 కిలోమీటర్‌ల పరిదిలో అన్నీ జిల్లాలలో సరిపడా వివిధ రకాల కూరగాయలు పండించుటకు మరియు వాటి మార్కెటింగ్ కు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

గిడ్డంకుల శాఖ పరిదిలో ఉన్న అన్నీ గోడౌన్లు ఖాళీ లేకుండా పూర్తి స్థాయిలో వినియోగంలో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. గోడౌన్ల రిపేర్ లు మరియు మరమత్తుల విషయంలో అలసత్వం వహించరాదన్నారు. గోడౌన్ల పైకప్పు పై సోలార్ పవర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అంతేగాక గిడ్డంగులు రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అందుబాటులోకి తేవాల్సిఉందని, గిడ్డంగులను ఆధునికరించడంతో పాటు, కోల్డ్ స్టోరేజీలను అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రయత్నాలు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు.

గిడ్డంగుల కెపాసిటీ పెంపు కోసం, ప్రైమ్ లోకలిటీస్ లో కమర్షియల్ యూసెజ్ కోసం మరియు తగ్గిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సోలార్ పవర్ పానెల్ ఏర్పాటు కోసం తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. మార్క్ ఫెడ్ మరియు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న గోదాములతో కల్పి ఒక ఇంటిగ్రేటెడ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లయితే, అన్ని గోదాములను సమర్థవంతముగా వినియోగించడంతో పాటు రవాణా ఖర్చులు తగ్గి, ఆర్థికభారం తగ్గె వెసులుబాటు వస్తుందని మంత్రి తెలిపారు.

యాసంగి సీజన్లో ఎరువుల సరఫరా మానిటరింగ్ మరింత సమర్థవంతంగా, లోపాలు లేకుండా తగిన ప్రణాళిక చేయాలని, అంతేగాక రాబోయే సీజన్ లో మొక్కజొన్న పొద్దుతిరుగుడు కొనుగోళ్ల కోసం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం తరఫున రైతుల వద్ద మద్దతు ధరకు సేకరించిన జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, కంది ఇతరత్ర పంటలకు ఎక్కడైతే అధిక ధరలు వస్తాయో అక్కడ అమ్మే విధంగా HACA ప్రతినిధులతో కలిసి పని చేయాలని మార్క్ ఫెడ్ అధికారులకు మంత్రి సూచించారు.

వ్యవసాయ దారులకు అవసరమున్న యంత్ర పరికరాలను అందించేందుకు బ్యాంకర్లు మరియు కంపెనీల సహకారంతో ప్రతి జిల్లాలలో వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలని ఆగ్రోస్ ఏం.డిని ఆదేశించారు. రైతులకు ఎక్కువ ఉపయోగపడే మంచి కంపెనీల పరికరాలను ప్రదర్శనలో ఉంచాలని మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను పునరుజ్జీవం చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఎండి ని ఆదేశించారు.

టెస్కో ద్వారా వివిధ రకాల అమ్మకాలు పెంచేందుకు ప్రణాళిక బద్దంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎం.డీ టెస్కో కి సూచించారు. నేత కార్మికులకు చేతి నిండా పని కల్పించేందుకు ఎప్పటికప్పుడు వర్క్ ఆర్డర్ లు అందించాలని మంత్రి ఆదేశించారు. యారన్. డి ఈ పి ఓ ద్వారా 90 శాతం క్రెడిట్ పద్దతిన నేత కార్మికులకు ఇచ్చిన ఆర్డర్ల ప్రకారము సకాలంలో నూలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి నేత కార్మికునికి నిరంతరం పని కల్పించేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని అదేశించారు.

రాష్ట్రంలో సేంద్రీయ పద్దతిలో వ్యవసాయ ఉత్పత్తులను పెంచుటకు ప్రణాళిక బద్దంగా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి అదేశించారు. హెచ్ ఎ సి ఎ పరిధి దృష్ట్యా కొత్త ప్రణాళికలతో, కొత్త రంగాలలో వ్యాపారభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా సూచించారు. కో ఆపరేటివ్ యూనియన్ కు సంబంధించి శిక్షణా తరగతుల నిడివిని పెంచాల్సిందిగా, అదేవిధంగా కో ఆపరేటీవ్ సిబ్బంది పనితీరు మెరుగుపడేవిధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా మంత్రి అదేశించారు.

ఈ సమావేశంలో సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ ఉదయ్ కుమార్, ఆయిల్ ఫెడ్ ఎండీ యాస్మిన్ బాషా, గిడ్డంగుల సంస్థ, ఎండీ లక్ష్మీ, హెచ్ ఎ సి ఎ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, ఐ.ఎ.ఎస్, మార్క్ ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, కోపరేటివ్ యూనియన్ ఎండి అన్నపూర్ణ, ఆగ్రోస్ ఎం. డి శ్రీ రాములు, హౌజింగ్ ఫెడ్ ఎండి పూర్ణచందర్, సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండి కేశవులు తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్.. నువ్వు మనిషివైతే..మాట మీద నిలబడితే..

- సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించు
- చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి ఇప్పటికీ చేయలేదు
- మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని కూడా అరెస్టు చేయించు.
- హన్మకొండలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్ రావు

హన్మకొండ: కాంగ్రెస్ వాళ్లు అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చిండ్లు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం అంటడు, స్ప్రింక్లర్లు ఇవ్వలేదంటడు, రుణమాఫీ చేయలేదంటడు. మేం రైతులకు ఇవన్నీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తా.. మీరు సిద్ధమా భట్టి గారూ అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.

బీఆర్ఎస్ 7 లక్షల కోట్ల అప్పు చేసిందని అసెంబ్లీలో అబద్ధాలు చెప్పిన్రు. అసెంబ్లీలో నేను లెక్కలతో సహా అప్పజెప్పిన. బీఆర్ఎస్ చేసింది కేవలం 4 లక్షల 17 వేల కోట్లే అని, మీరు 7 లక్షల కోట్ల అప్పు అని అబద్ధాలు చెప్తే లీగల్ గా చర్యలు తీసుకుంటమని చెప్పిన. సర్వ శిక్ష అభియాన్ 1523 ఉద్యోగాలు మేమే ఇచ్చినం, మీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటం.

చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పటికీ చేయలేదు ఈ ముఖ్యమంత్రి.

అందుకే మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల ముందు వారి నిజస్వరూపాన్ని బయటపెట్టాలె. కేసీఆర్ చేసిన పనులన్నీ మీకు అర్థమవుతున్నయి. అందుకే నిజం నిలకడ మీద తెలుస్తది అన్నరు. ఇవాళ ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కేసులు, ప్రజా ప్రభుత్వంలో 7వ గ్యారంటీ



పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో ఉన్నదా? పాలసీ మ్యాటర్ అడిగితే హౌస్ అరెస్టు, కేసులు పెడుతున్నరు.

సినీ హీరో అల్లు అర్జున్ ను అరెస్టు చేసినవు సరే, మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని కూడా అరెస్టు చేయించు. ఎందుకు అరెస్టు చేయించడం లేదు? చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా? 54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే.. ఇది ప్రజా పాలనా? లగ చర్ల రైతులకు బేడీలు వేస్తే.. ఇది ప్రజా పాలనా? సీఎం రేవంత్ రెడ్డీ, నువ్వు మనిషివైతే, మాట మీద నిలబడితే, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించు.





కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపైన విశాఖపట్టణం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఎంపీ ఎం. భారత్ గారు, ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, విష్ణుకుమార్ రాజు మరియు ఇతర ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మరియు ఇతర ముఖ్య అధికారులు హాజరయ్యారు.

## ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

- క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కేక్ కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ



వరంగల్: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు.

## ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులా? హవ్వ!

- పుష్ప సినిమాపై మంత్రి సీతక్క ఆక్షేపణ



హైదరాబాద్: ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులా? అంటూ మంత్రి సీతక్క తీవ్ర మండిపడ్డారు. జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రాలేదన్నారు. కానీ పోలీ సుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డులు ఇస్తున్నారని పుష్ప సినిమాను ఉద్దేశించి విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సినిమాలను ప్రోత్సహిస్తుందో ఆలోచించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారనేది ముఖ్యమన్నారు. సినిమా నటులు, నిర్మాతలు, దర్శకులు ఈ సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకెళ్లే ఆలోచనలతో సినిమాలు తీయాలన్నారు.

" మానవ హక్కులను కాపాడే లాయర్ జీరో అయినప్పుడు, స్మగ్లింగ్ చేసే నటుడు హీరో ఎలా అవుతాడు? సినిమాలో స్మగ్లర్ హీరో.

కానీ స్మగ్లింగ్‌ను కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతాడు? ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయి. రెండు మర్డర్లు చేసిన వ్యక్తిని పుష్ప-2 థియేటర్‌లో పట్టుకున్నారు.

సందేశాత్మక చిత్రాలు తీస్తేనే ప్రజలు ఆదరించాలి.. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సి ఉంది. సినిమాలను మేం గౌరవిస్తామని, సినిమాలు ఓ ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే" అన్నారు.





## శోధన

విశ్వాసమెప్పుడూ
గెలుపుకి నాందీయే !
విజయం వరించాక
సంతోషం
వెలుగు శబ్దాలై ప్రతిధ్వనిస్తుంది.

ఒక్క గెలుపుకే సంబరపడిపోయి
ఆకాశమంతటినీ
దివిటీతో ఆవరించాలనుకోవడం
అహంకారమే అవుతుంది.

చీకటి వెలుగుల మర్మం
అర్థం చేసుకుంటేనే
నిత్య చలనశీలులమై
సూర్య తేజస్సుతో వెలుగొందుతాం !

శబ్ద నిశ్శబ్దాలను
అవగాహన చేసుకుంటేనే
సత్య శోధకులమై
శూన్యం నుండి కూడా
జీవితాన్ని వినగలుగుతాం !


- పి.లక్ష్మణ్ రావ్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సహకార శాఖ విజయనగరం
9441215989

# అభివృద్ధి పనులు, సమస్యలపై ఎమ్మెల్యే గళ్ళా సమీక్ష

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టవల సిన అభివృద్ధి పనులు, డివిజన్ లోని సమస్యలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.




ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఎక్కడ అవసరం అవుతాయో గుర్తించాలని, శీతా కాలంను దృష్టిలో ఉంచుకొని కాలువలు శుభ్రపరచి, ఫాగింగ్ నిర్వహించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. వీధి దీపాలు, కుక్కల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్నదని తెలిపారు. డివిజన్‌లలో ఉన్న ప్రజలకు ఈ పథకంపై అవగాహన కల్పించి, సమీప సచివాలయాల్లో లబ్ధిదారులుగా పేర్లు నమోదు చేయిం చాలని సూచించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 24, డిసెంబర్ 2024



# జూన్ 12 కల్లా 1.18 లక్షల టిడ్కో గృహాలు రెడీ!

- ఎన్.పి.ఏ.గా మిగిలిపోయిన ఇళ్లను పూర్తికి రూ.102 కోట్లను చెల్లించేందుకు సీఎం ఆమోదం
- రూ.2,723 కోట్లతో అమరావతి జోన్-7,10 లే అవుట్ల రోడ్ల నిర్మాణానికి ఆమోదం
- అమరావతి రాజధాని అభివృద్ధికి ఇప్పటి వరకూ రూ.47,288 కోట్లు ఆమోదం
- మూడేళ్ళలో అమరావతి రాజధాని అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం
- రాజధాని అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయం
- రాజధాని భూములు అమ్మగా వచ్చే సొమ్మునే రుణాలు తీర్చేందుకు ఉపయోగిస్తాం
- రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- 44వ సీఆర్డీఏ సమావేశం వివరాలు వెల్లడించిన మంత్రి పొంగూరు నారాయణ

**అమరావతి, మహానాడు:** వచ్చే ఏడాది జూన్ 12 వ తేదీ కల్లా 1.18 లక్షల టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 44వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే బ్యాంకు రుణాలు తీసుకుని నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్స్‌గా మిగిలిపోయిన టిడ్కో గృహాలను పూర్తి చేయడానికి రూ.102 కోట్లను చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెల్పారన్నారు.

2014-19 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వంచే 7,01,481 టిడ్కో గృహాలను మంజూరు చేయించి, వాటిలో 5.00 లక్షల గృహాలకు పరిపాలనాపరమైన అనుమతులను కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో 4,54,706 గృహాలను గ్రౌండ్ అయ్యాయని, అందులో 2019 నాటి 3,13,832 గృహ నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి యూనిట్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మొత్తం రూ.3.90 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించగా, అందులో రూ.1.90 లక్షలు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేలా నిర్ణయించామన్నారు. అదే విధంగా లబ్ధిదారుని వాటగా చెల్లించాల్సిన సొమ్మును బ్యాంకు రుణంగా ఇప్పించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కానీ, గత ప్రభుత్వం అదికారంలోకి వచ్చి ఈ ప్రక్రియను అంతా గందరగోళం చేసిందన్నారు.

తమ ప్రభుత్వం టెండర్లు పిలిచి నిర్మాణానికి చేపట్టిన 4,54,706 గృహాలలో కేవలం 2,61,640 గృహాలను




మాత్రమే గత ప్రభుత్వం చేపట్టి మిగిలిన వాటిని రద్దు చేసిందని, ఆ చేపట్టిన గృహాలను కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ఈ గృహాలలో దాదాపు 77 వేల గృహాలను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాలపై గత ప్రభుత్వం బ్యాంకు రుణాలను తీసుకుని, ఆ సొమ్మును డైవర్టు చేశారని వివరించారు. ఫలితంగా ఆయా గృహాలు నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్లుగా మిగిలిపోయాయన్నారు.

ఈ సమస్య నుండి బయటపడాలంటే రూ.102 కోట్లు చెల్లించాల్సి ఉంది, ఆ సొమ్మును ప్రభుత్వం చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెల్పారన్నారు. వీటిలో దాదాపు 1.18 లక్షల గృహ నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ 12 కల్లా పూర్తిచేసి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

### రూ.2,723 కోట్లతో అమరావతి జోన్-7,10 లే అవుట్ల రోడ్ల నిర్మాణం

రాష్ట్ర రాజధాని అమరావతి జోన్-7, 10 లే అవుట్ల రోడ్ల నిర్మాణ పనులను రూ.2,723 కోట్లతో చేపట్టేందుకు సీఆర్డీఏ ఆమోదం తెల్పినట్లు మంత్రి తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధికై ఇప్పటి వరకూ రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపారన్నారు. మిగిలిన అభివృద్ధి పనుల్లో కొన్నింటికి ఈ నెలాఖరు లోపు, మిగిలిన వాటికి వచ్చేనెలలోపు ఆమోదం తెల్పి, వచ్చే నెల 15 వ తేదీలోగా అన్ని పనులకు టెండర్లు పిలిసి పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

### అమరావతి అభివృద్ధి వ్యయాన్ని ప్రజలపై వేయడం లేదు

ఏ దేశానికైనా, రాష్ట్రానికి కైన ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుందని, అదే విధంగా అంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేశామని, రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ విషయంలో ఎటువంట అపోహలకు తావులేదని, ఎవరు ఎటువంటి వివర్శలు చేసిన ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు.

రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుందని, రాష్ట్ర పునర్విభజనలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన పలు కేంద్ర సంస్థలను సమానంగా అన్ని జిల్లాలకు కేటాయించామని మంత్రి నారాయణ తెలిపారు. విజయనగం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని, విశాఖ జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, అనర్జీ ను, కాకినాడకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ను, తాడేపల్లి గూడానికి నిట్ ను, మంగళగిరికి ఎయిమ్స్ ను, విజయవాడకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటి, ఐజర్ లను, కర్నూలుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్, మ్యాన్యుఫ్రాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించామని వివరించారు.

ఇదే విధంగా విశాఖపట్నంలో టిసిఎస్, గుగూల్ వంటి సంస్థలతో పాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్ ను మళ్లీ వెనక్కు తీసుకువస్తున్నామన్నారు. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవకాశం ఉన్న చోటల్లా పోర్టులను అభివృద్ధి పర్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

పోర్టులు అభివృద్ధి అయ్యే ప్రతిచోటా అమరావతి తరహాలో ల్యాండ్ పూలింగ్ ద్వారా శాటిలైట్ సిటీలను అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి కన్నబాబు పాల్గొన్నారు.



సత్తెనపల్లి పట్టణం రైల్వేస్టేషన్ రోడ్డులో భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు, తెలుగుజాతి ఖ్యాతి చాటిన అపర చాణక్యుడు, మాజీ ప్రధాని, భారత రత్నం పీవీ నరసింహారావు వర్ధంతి సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారి విగ్రహానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు.



## బియ్యం కేసు...
# మరోసారి నోటీసులు ఇస్తాం!

**మచిలీపట్నం, మహానాడు:** రేషన్ బియ్యం కేసులో పేర్ని నానికి, ఆయన కుటుంబానికి మరోసారి నోటీసులు ఇస్తామని కృష్ణా జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటికే ఒకసారి నోటీసు ఇచ్చాం... ఆ నోటీసులు ఆయన చూడలేదేమో మళ్లీ నోటీసులు ఇస్తామని చెప్పారు. రేషన్ బియ్యం మిస్సింగ్ పై ఇప్పటికే కేసు నమోదు చేశాం.. లోతైన విచారణ జరుగుతోందని, రికార్డులతోపాటు సీపీయూ సీజ్ చేసి ఎఫ్ఎస్ఎల్ కి పంపామని తెలిపారు. విచారణ తర్వాగా పూర్తి చేసి త్వరలోనే కేసును కొలిక్కి తెస్తామని ఎస్పీ చెప్పారు.

## జనవరిలో దావోస్ పర్యటనకు
# తెలుగు రాష్ట్రాల సీఎంలు

**అమరావతి, మహానాడు:** వచ్చే నెల 20 నుంచి దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం వార్షిక సదస్సుకు ఉభయ తెలుగు



రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలు హాజరుకానున్నారు. ఇదే సదస్సుకు భారత్ నుంచి మూడు రాష్ట్రాల సీఎంలు వెళ్ళనున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్ కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు.









# పేదల భూములపై 'బొత్స' డ్రైవర్ కన్ను!

- భూ కబ్జాలు, అక్రమ మైనింగ్, దొంగ బిల్లులపై బాధితులు మొర
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**మంగళగిరి, మహానాడు:** విజయగరం జిల్లా కొత్తవలస గ్రామానికి చెందిన మల్లా ప్రగడా సరస్వతి విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా సంక్రమించిన భూమిని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కార్ డ్రైవర్ అక్రమంగా కొట్టేసేందుకు ఆన్ లైన్ లో పేర్లు మార్చి తమను బెదిరిస్తున్నాడని.. దీనిపై విచారించి అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సోమవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో విన్నవించారు.

ఈ అర్జీతోపాటు పలువురి నుంచి విన్నపాలు, ఫిర్యాదులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.


- తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని వీఆర్వో కేవి ఆదినారాయణ లంచం తీసుకొని అక్రమంగా మరోకరికి దొంగ పాస్ పుస్తకాలు ఇచ్చాడని అతనిపై చర్యలు తీసుకొని తన భూమి తనకు దక్కేలా చూడాలని పల్నాడు జిల్లా రాజుపాలెం మండలానికి చెందిన సకినాల కృష్ణ విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా చీకమకుర్తి మండలంలో ఉన్న కృష్ణ సాయి గ్రానైట్స్ పేరుతో జరుగుతున్న అనధికార మైనింగ్ దోపిడీపై విచారణ జరిపి.. వారు దోచుకున్న రూ.1690 కోట్లను ప్రభుత్వం రికవరీ చేయాలని ముప్పురి రంగారావు అనే వ్యక్తి గ్రీవెన్స్ లో కోరారు.
- అన్నమయ్య జిల్లా, బి. కొత్తకోట కు చెందిన ఎస్ ఎస్. మోమీన్ విజ్ఞప్తి చేస్తూ.. తమ స్థలంలో ఉన్న షాపులను అక్రమంగా మున్సిపల్ అధికారులు కూల్చారని.. మున్సిపల్ కమిషనర్ వైసీపీ నేతలతో అంటకాగుతూ.. తాము చెప్పేది వినకుండా ఇబ్బంది పెడుతున్నారని.. కూల్చవద్దని కోర్టు ఆర్డర్ ఉన్నా పట్టించుకోవడంలేదని.. ఆమేపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా వేమూరు మండలం జంపని గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు విజ్ఞప్తి చేస్తూ.. తాము కుమ్మరి కులవృత్తిని చేసుకొనుటకు తమకు ప్రభుత్వం గతంలో స్థలం కేటాయించిందని.. దాన్ని కొంత మంది కబ్జా చేశారని.. తమకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమణ నుండి విడిపించి తమకు ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా, కలిగిర మార్కెట్ లో సూపర్వైజర్ గా ఉండే ఎస్ మస్తాన్ అనే వ్యక్తి ఇతను దొంగ బిల్లులు సృష్టించి విత్ డ్రా చేసుకుంటున్నారని.. ఇతనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బండి ఈశ్వర్ అనే వ్యక్తి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ షహీరా విజ్ఞప్తి చేస్తూ.. తాను దివ్యాంగురాలినని.. వడ్డీ వ్యాపారి షేక్ హబీబ్ దొంగ పత్రాలు సృష్టించి తన ఇంటిని కబ్జా చేశారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
- ఎస్సీలమైన తాము టీడీపీకి అనుకూలంగా ఉండటంతో వైసీపీకి చెందిన నాగేంద్రరెడ్డి, కాటమరెడ్డి, సంజీవ రెడ్డిలు తమ పొలానికి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్నారని.. పూర్వం నుండి వెళ్తున్న దారిలో వెళ్తుంటే తమను బెదిరిస్తూ.. తిడుతున్నారని వారిపై చర్యలు తీసుకొని తమకు రహదారికి ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.





# సన్నీలియోన్ పేరిట ఫేక్ అకౌంట్!

- నెలకి రూ. 1000 కొట్టేసిన దొంగ



**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఇటీవల పెళ్ళైన మహిళలకు ఆర్థిక సహాయం అందించేందుకు "మహా తరీ వందన్ యోజన "పేరుతో మహిళలకు ప్రతి నెల అకౌంట్ లో వేయి రూపాయలు జమ చేస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని వీరేందర్ జోషి అనే వ్యక్తి ఏకంగా సన్నీ లియోన్ పేరిట ఫేక్ అకౌంట్ తెరిచి డబ్బులు కొట్టేస్తున్నాడు. ఇది గుర్తించిన అధికారులు అకౌంట్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు.



రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన యువ క్రీడాకారిణి పాపసాని హాసినిని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సన్మానించారు. సోమవారం గుంటూరులో మర్యాదపూర్వకంగా తనను కలిసిన ఆమెను సత్కరించి అభినందనలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 24, డిసెంబర్ 2024

# 'సింగిల్ విండో'తో భవన నిర్మాణ అనుమతులు

◆ మంత్రి నారాయణ



**గుంటూరు, మహానాడు:** రాష్ట్రంలో 2014-19 కాలంలో మున్సిపల్ శాఖ పనితీరు అద్భుతంగా ఉందని, తదుపరి ప్రభుత్వం సమగ్ర ఆర్థిక విధానం లేకుండా వ్యవహరించడం వలన ప్రస్తుతం ఖజానా ఖాళీ అయిందని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో పురపాలక శాఖ కార్యదర్శి కె.కన్నబాబు నేతృత్వంలో జరిగిన మున్సిపల్ కమిషనర్ల, ఇంజినీర్ల రాష్ట్ర వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక పోవడం వలన అభివృద్ధి పనుల్లో జాప్యం ఏర్పడుతుందన్నారు. సిఎఫ్ఎంఎస్ కి గత ప్రభుత్వం ప్రజల సొమ్ము సుమారు రూ.3,200 కోట్లు తరలించారన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి సిఎఫ్ఎంఎస్ తో సంబంధం లేకుండా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలు తమ నిధులను తామే సమర్ధవంతంగా అభివృద్ధి పనులకు ఖర్చు చేసుకునేలా ముఖ్యమంత్రి అనుమతి ఇచ్చారని తెలిపారు.

మున్సిపాలిటీల కమిషనర్లు రానున్న మూడేళ్ళలో ప్రజలకు మంచినీరు, వీధి దీపాలు, రోడ్లు, డ్రైన్లు, సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షం నీటి నిర్వహణపై డిపిఆర్ ను 20 రోజుల్లో అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.62 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో తొలివిడతగా వచ్చే నెల నుండి షుమారు రూ.47 వేల కోట్లతో అమరావతి నిర్మాణ పనులను చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు.

జనవరి నుండి సింగిల్ విండో ద్వారా 15 రోజుల్లోనే భవన అనుమతులు జారీ అవుతాయని తెలిపారు. 15 మీటర్ల ఎత్తు భవనాలకు లైసెన్స్ ఇంజినీర్ (ఎల్టీపీ) నిర్దేశిత డాక్యుమెంట్స్ ని ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి, చలనాలు చెల్లిస్తే నిర్దేశిత గడువు మేరకు అనుమతులు వస్తాయని, అందులోనే ఇతర శాఖల అనుమతులు కూడా వస్తాయన్నారు. నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగితే లైసెన్స్ ఇంజినీర్ లైసెన్స్ రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు.

లే అవుట్స్ కి కూడా గతంలో 40 అడుగుల వెడల్పు రోడ్లు ఉండాలనే నిబంధన స్థానంలో 30 అడుగులకు మారుస్తున్నామని పేర్కొన్నారు. కాకినాడ-రాజమండ్రి, నెల్లూరు-గూడూరు, రాయలసీమ జిల్లాల మధ్యలో వ్యర్ధాల నుండి విద్యుత్ తయారీ ప్లాంట్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిర్ణయించారని, వీటి వలన రాష్ట్రంలో ఇప్పటికే ప్లాంట్ లు ఉన్న విశాఖపట్నం, గుంటూరుతో కలిపి సుమారు 75 శాతం వ్యర్ధాల నిర్వహణకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

2014-19 మధ్యలో ఏవిధమైన పన్నులు పెంచకుండా కేవలం అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్లను రెగ్యులరైజ్ చేయడం ద్వారా సుమారు రూ.750 కోట్లు ఆదాయం పెంచామని, త్వరలో అన్ని మునిసిపాలిటీల్లో కమిషనర్లు ప్రజలకు ఇబ్బంది లేకుండా మునుసిపాలిటీల ఆదాయ పెంపుకు కృషి చేయాలన్నారు. నెల్లూరు కార్పొరేషన్ లో స్వయంగా తామే పరిశీలించగా రూ.120 కోట్లు పన్ను బకాయి ఉందన్నారు. బకాయిదార్ల లిస్టు లు సిద్ధం చేసి, అధిక మొత్తంలో బకాయి ఉన్న వారు 10 రోజుల్లో చెల్లించకుంటే విద్యుత్, ట్యాప్ వంటి మౌలిక వసతులు తొలగించడం చేశామని, తద్వారా తక్కువ కాలంలోనే పాత బకాయిలు రూ.6.5 కోట్లు వసూళ్లు జరిగాయని తెలిపారు.

వర్క్ షాప్‌లో పురపాలక శాఖ కార్యదర్శి కె.కన్నబాబు మున్సిపాల్టిల్లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మెప్మా ఎండి, సిడిఎంఎ (ఇంచార్జి) ఎన్.తేజ్ భరత్, విశాఖపట్నం కమిషనర్ సంపత్ కుమార్, గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు, కాకినాడ కమిషనర్ భావన, ఈఎన్సీ డి.మరియన్న, రాష్ట్రంలోని కార్పొరేషన్ల, మున్సిపాల్టీల కమిషనర్లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# పెట్టుబడులు, ఉపాధి కల్పనా యూనిట్లను పర్యవేక్షించండి

◆ ఎస్ఐపిసి సమావేశంలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



**అమరావతి, మహానాడు:** రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపిసి)సమావేశం సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీలు, సంస్థల నుండి వచ్చిన ప్రతిపాదనలపై ఈ కమిటీ చర్చించి తదుపరి ఆమోదం నిమిత్తం ఎస్ఐపిబికి సిఫార్సు చేస్తుంది. ఈ సందర్భంగా సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఇన్వెస్ట్మెంట్ ట్రాకర్‌ను అంశాన్నిఅధికారులతో సమీక్షించారు. అదే విధంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉపాధి కల్పనా యూనిట్లను పర్యవేక్షించవలసిందిగా ఆయా శాఖలను ఆదేశించారు.

జిల్లా స్థాయిలో సంబంధిత శాఖాధిపతి సహాయంతో జియం డిఐసి, రాష్ట్ర స్థాయిలో శాఖాధిపతులు యూనిట్ల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రెండు వేల మందికి ఉపాధి కల్పించే యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి టిసిఎస్ చేసిన ప్రతిపాదనకు ఎస్ఐపిబికి సిఫార్సు చేసింది. 65 వేల కోట్లతో వివిధ జిల్లాల్లో 500 యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ చేసిన ప్రతిపాదనకు కూడా ఎస్ఐపిబికి సిఫార్సు చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్,ఆ శాఖ డైరెక్టర్, ఎపిఐఐసి విసి అండ్ ఎండి అభిషిక్త్ కిశోర్, ఏపీ ఇడిబి సిఇఓ సాయికాంత్ వర్మ, ఏపీ మారిటైం బోర్డు సిఇఓ ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమల శాఖ జెడి రామలింగేశ్వర రాజు తదితర పాల్గొన్నారు. అలాగే రెవన్యూ, ఇంధన శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా, కె.విజయానంద్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాజ్, చీఫ్ కమీషనర్ స్టేట్ టాక్సెస్ బాబు ఎ, తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి

◆ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

◆ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.11.56 కోట్లు మంజూరు

◆ మంత్రి డోలాకు సవిత ధన్యవాదములు

**అమరావతి, మహానాడు:**

సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అభివృద్ధికి ప్రాధాన్యం ఉంటుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల అభివృద్ధికి రూ.11.56 కోట్లు మంజూరు చేయడంపై ఆ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామికి మంత్రి ఎస్.సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని ఆయన కార్యాలయంలో మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వం ఎస్టీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లను గాలికొదిలేసిందన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బీసీలు... అంటూ బడుగు బలహీన వర్గాల వారిని జగన్ ఓటు బ్యాంకుగా చూశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలు చదువుకోవడం జగన్ కు ఇష్టంలేదన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోలేదన్నారు. చిన్న చిన్న మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. చివరికి విద్యార్థులకు ఇవ్వాల్సిన డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించలేదన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల మరమ్మతులకు, విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించిన విషయాన్ని మంత్రి సవిత తెలిపారు.



అనంతపురం ఉమ్మడి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మతులకు నిధుల మంజూరు చేసినందకు ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామిని మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# మల్లికార్జున రెడ్డికి లోకేష్ అండ!

◆ తీవ్ర అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న టీడీపీ కార్యకర్త

◆ సాయం అందించాలని ఎక్స్ ద్వారా విజ్ఞప్తి

◆ అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి భరోసా

**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యకర్త, ఎన్టీఆర్ అభిమాని మల్లికార్జున రెడ్డి తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. నెల్లూరు పట్టణానికి చెందిన కె.మల్లికార్జునరెడ్డి నారా లోకేష్ సేవా సమితి పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఎన్టీఆర్ అభిమాని అయిన మల్లికార్జున పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా ఉన్నారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏడాది క్రితం పక్షవాతం కూడా రావడంతో పరిస్థితి విషమించింది. చికిత్స తీసుకుని కోలుకున్నారు. నెలక్రితం తిరిగి పక్షవాతం రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో




నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించారు. ఆపరేషన్ చేసి వైద్యులు ఒక కాలును తొలగించారు. మరోకాలు పక్షవాతానికి గురికావడంతో నడవలేని పరిస్థితి.

మల్లికార్జునరెడ్డి దుస్థితిని పార్టీ నాయకులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ సూచనతో పురపాలక శాఖ మంత్రి నారాయణ వీడియో కాల్ ద్వారా మల్లికార్జునరెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని, త్వరలో స్వయంగా కలుస్తానని భరోసా ఇచ్చారు. సాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ కు మల్లికార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.


# ధన్యవాదాలు లోకేష్ అన్న


◆ నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ప్రాణం నిలబెట్టిన మంత్రి

◆ లోకేష్ సాయం పట్ల ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపిన నెటిజన్లు

**అమరావతి, మహానాడు:** మెదడు సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ప్రాణం నిలబెట్టిన మంత్రి నారా లోకేష్ కు సోషల్ మీడియా వేదికగా పలువురు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుకుగా ఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్ కు ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. గతంలో నూజివీడు ట్రిపుల్ ఐటీలో నాసిరకం భోజనంపై తక్షణమే స్పందించి, విద్యార్థులకు మంచి భోజనం అందేలా మంత్రి చర్యలు తీసుకున్నారని.. నేడు అదే విశ్వవిద్యాలయంలో చదువుతున్న అనూష ప్రాణాపాయ స్థితిలో ఉందనే విషయం తెలియగానే ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారని వ్యాఖ్యానించారు. మీరు చేసే ప్రతి పని మాలో ధైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపుతోం దన్నారు. మాకు అన్నగా అండగా నిలుస్తున్నారని, కోరిన వెంటనే ప్రతిసారి సాయం చేస్తున్నారని, మీరు చేసిన సాయానికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.




# భూమి ప్రకంపనలపై ఆందోళన చెందవద్దు

● డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**

గత కొద్దిరోజులుగా దర్శి నియోజకవర్గంలో ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో స్వల్ప భూ ప్రకంపనలు సంభవిస్తున్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆమె సోమవారం స్వగృహంలో ఈ పరిణామాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముండ్లమూరు ఎమ్మార్వో కార్యాలయంలో డిటి శ్రీకాంత్‌కి తక్షణమే ఈ భూ ప్రకంపనలపై నివేదిక ఇవ్వాలని ఆమె కోరారు. డిఎస్పీ లక్ష్మీ నారాయణ, సీఐ రామారావు, తాళ్లూరు ఎస్సై మల్లికార్జున, తదితర అధికార బృందంతో ప్రకంపనలపై చర్చించారు. అధికారులతో కలిసి నేషనల్ జియోగ్రాఫిక్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ అధికారులతో ఫోను ద్వారా డాక్టర్ లక్ష్మి సంప్రదింపులు జరిపారు. ప్రకంపనల తీవ్రతను అధికారులకు వివరించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కూడా లక్ష్మి మాట్లాడారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేస్తున్నట్టు కూడా తెలిపారు.






నేషనల్ జియోగ్రఫీ రీసెర్చ్ సెంటర్ అధికారులు స్పందిస్తూ రెండు రోజుల్లో నివేదిక అందజేస్తామని తెలిపారు. ఎందుకు ఇలా ప్రకంపనలు జరుగుతున్నాయి? అన్న విషయంపై లోతైన సమీక్ష జరుగుతోందన్నారు. ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందని దీనిపై తీవ్రంగా పరిగణించి రీసర్చ్ చేస్తున్నామన్నారు. అయితే ఇలాంటి చిన్నప్రకంపనలకు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వాతావరణంలో మార్పులు వల్ల ఇలాంటి వస్తుంటాయని అధికారులు తెలిపారు.

## మళ్లీ భూ ప్రకంపనలు

ముండ్లమూరులో సోమవారం రాత్రి సుమారు 8:15 సమయంలో మళ్లీ భూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



## రైతుల అభ్యున్నతికి కూటమి పెద్ద పీట

రైతులను రాజును చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తానాంచింతల గ్రామంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మి మాట్లాడారు. రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వర్షాలకు తడిసిన వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ మనది రైతు ప్రభుత్వమని నిరూపించుకుందని, మిర్చి వంటి పంటలను నిల్వ చేసుకునేందుకు దర్శి మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్ ను నిర్మిస్తున్నట్టు చెప్పారు. సాగర్ కుడి కాలువ చివర భూములను దర్శి ప్రాంతంలో కాల్వలు మరమ్మతులు చేసేందుకు మంత్రి రామానాయుడుతో చర్చించానని తెలిపారు. వైసీపీ నిర్లక్ష్యనికి గురైన వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 24, డిసెంబర్ 2024

## చదువుతో పాటు క్రీడలూ అవసరమే

◆ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ, మహానాడు: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేయాలి.. మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. కానూరు తులసీ నగర్ లోని సోమవారం జరిగిన రవీంద్ర భారతి నెక్ట్స్ జెన్ స్కూల్ వార్షికోత్సవానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీకి రవీంద్ర భారతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ వి.వంశీ కృష్ణ, డైరెక్టర్ వి.శాంతి స్వాగతం పలికారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనను ఎంపి కేశినేని శివనాథ్ ఆసక్తిగా తిలకిం చారు. అలాగే పలు యాక్టివిటిస్‌లో గెలిచిన చిన్నారులకు ఎంపి కేశినేని శివనాథ్ బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ ను ఛైర్మన్ వి.వంశీ కృష్ణ, డైరెక్టర్ వి.శాంతి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని మాట్లాడుతూ విద్యార్థులు ఎడ్యుకేషన్ తోపాటు, గేమ్స్, ఈవెంట్స్, సోషల్ యాక్టివిటీస్ లో ఎక్కువగా పాల్గొనేలా చూడాలన్నారు.

విద్యతో పాటు చిన్నారులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచాలన్నారు. కమ్యూని కేషన్ స్కిల్స్ ఉన్న విద్యార్థులకే భవిష్యత్తులో విజయావకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వాసంతితో పాటు స్కూల్ టీచర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మైలవరం నియోజకవర్గంలోని పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో చేరారు. శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ సమక్షంలో పార్టీ కండువా స్వీకరించారు. గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది.



సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ కన్నా కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




జాతీయ అగ్రికల్చర్ మిషన్ పేరుతో వ్యవసాయ మార్కెటింగ్ ను దెబ్బతీసే విధంగా నూతన బిల్లు ఉందని ఆందోళన చెందుతూ పలువురు ఆ బిల్లు కాపీ ను దగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం గుంటూరు కలెక్టరేట్ ముందు సోమవారం నిర్వహించారు. పలువురు రైతులు, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు.



ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన్ మందిర్ కూడలి వద్ద సోమవారం హెల్మెట్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొని, మాట్లాడారు. ప్రమాదానికి గురైనప్పుడు హెల్మెట్ ధరించి ఉంటే ప్రమాదస్థాయి తగ్గుతుందన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు రిసోర్స్ పర్సన్‌గా 'భమిడిపాటి' ఎంపిక

శ్రీకాకుళం, మహానాడు: విజయవాడలో ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో జరిగే కథ, నవల, వ్యాసం ప్రక్రియలలో యువతకు శిక్షణ ఇచ్చే కార్య క్రమంలో భమిడిపాటి గౌరీశంకర్ రిసోర్స్‌పర్సన్‌గా పాల్గొనను న్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వానంను సదస్సు నిర్వాహకులు ఆయనకు పంపారు. గౌరీరిశంకర్ గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల లో తెలుగు విభాగదీపతిగా పనిచేస్తున్నారు.



ఇంతవరకు నూట ఏభై కథలు, ఏడు కథ సంకలనాలు రాశారు. వీటిని సింగపూర్‌కు చెందిన కస్తూరి ప్రింటర్స్ ముద్రించారు. ఇవి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి వాటిలో లభ్యమవుతున్నాయి. ఈ సందర్భంగా గురజాడ విద్యా సంస్థల అధినేత జీవీ స్వామినాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, రచయితల వేదిక అధ్యక్షుడు సదాశివుని కృష్ణ, తదితరులు అభినందించారు.

# చెత్త ప్రభుత్వం వల్ల వచ్చిన కష్టాలు తీరుతున్నాయి

◆ వర్మీ కంపోస్టు యార్డు ప్రారంభోత్సవంలో శ్రీరామ్

ధర్మవరం, మహానాడు: గత ఐదేళ్లలో చెత్త పనులు చేస్తూ.. చెత్తను మాత్రమే మిగిల్చిన వైసీపీ ప్రభుత్వ పాలన పోయి.. మంచి చేసే ప్రభుత్వం వచ్చిందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ వద్ద నూతనంగా నిర్మించిన వర్మీ కంపోస్టు యూనిట్ ను ఆయన మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన ఇన్‌ఛార్జి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అలాగే తడి, పొడి చెత్తను వేరు చేసే యూనిట్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణం రోజు రోజుకీ



విస్తరిస్తోందని.. దీని వలన చెత్త కూడా అదే స్థాయిలో వస్తోందన్నారు. దీనిని డంపింగ్ యార్డుకు చేర్చడం అది పేరుకపోవడం ఇప్పటికే చాలా చోట్ల ఇబ్బందిగా మారిందన్నారు. ఇలాంటి సమయంలో మంత్రి సత్య కుమార్ ఈ వర్మీ కంపోస్టు యూనిట్ ను తీసుకుని రావడం సంతోషంగా ఉందన్నారు.

ప్రస్తుతం ధర్మవరం పట్టణం నుంచి వస్తున్న చెత్తలో తడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మారుస్తారన్నారు. దీని నుంచి మంచి ఎరువు వస్తుందని.. ఇది పొలాలకు వేస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. వర్మీ కంపోస్టు ద్వారా వచ్చే ఎరువుకు డిమాండ్ కూడా ఉందన్నారు. రైతులు ఇలాంటి ఎరువులు వాడి.. కొత్తగా వ్యవసాయంలో వచ్చే వారికి మంచి సూచనలు చేయాలన్నారు. ఈ వర్మీ కంపోస్టు యూనిట్ వలన ప్రజలకు చెత్త సమస్య లేకుండా చేయడంతో పాటు మున్సిపాలిటీకి అదనంగా ఆదాయం వస్తుందన్నారు.

గతంలో పాలకులు ఇలా ఆలోచించి ఉంటే పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేదని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేతలు వెలగపూడి సచివాలయంలో సోమవారం కలిశారు.



## మండపేటలో టీడీపీ అంటే ప్రత్యర్థి పార్టీ హడల్!

◆ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్

మండపేట, మహానాడు: పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే పార్టీకి అధికారం చేపట్టిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుదని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ అన్నారు. అయితే మండపేట



నియోజకవర్గంలో టీడీపీకి ప్రత్యర్థిగా పోటీ చేయాలంటేనే ఇతర పార్టీల వారు హడలి పోయే పరిస్థితి తెచ్చిన ఘనత మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వం రావుదేనని అన్నారు. మండపేట మండలం తాపేశ్వరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుతో కలిసి పెందుర్తి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రత్యర్థులు తెలుగుదేశం పై నామినేషన్ వేయాలి అంటేనే ఆలోచించే పరిస్థితి ఇక్కడ నెలకొని వుందన్నారు. జోగేశ్వరరావు లాంటి ఎమ్మెల్యే దొర కడం ఈ నియోజకవర్గం చేసుకున్న అదృష్టంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తాపేశ్వరం గ్రామ సర్పంచ్ వాసం శెట్టి రాజేశ్వరి శ్రీనివాస్, ఇప్పనపాడు సర్పంచ్ కుంచె వీరమని ప్రసాద్, తాపేశ్వరం తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు ముత్యాల పట్టాభి రామారావు, ముత్యాల సత్య నారాయణ, వేగుళ్ల శివరామ కృష్ణ, బిక్కిన సత్యనారాయణ, చుక్కన సుబ్బారాజు, వల్లూరి సుబ్బారావు, గోసాల సుజాత ప్రసాద్, గుత్తుల శ్రీను, వాసంశెట్టి శ్రీనివాసు, లంకలపల్లి రాంబాబు, వాసంశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్ బెయిల్ రద్దు చేయండి

◆ మీడియాతో మాట్లాడడమే కారణమా

◆ బెయిల్ నిబంధనలను ఉల్లంఘించారని కొట్టుకు వెళ్ళనున్న పోలీసులు

◆ కోర్టుకు పోలీసులు

హైదరాబాద్: వివాదాస్పద హీరో అర్జున్‌కు మరో బిగ్ షాక్ తగలబోతున్నట్లు తెలుస్తోంది. సంధ్య థియేటర్ ఘటనపై ఆయన విలేకరులతో మాట్లాడటాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇప్పటికే పోలీస్ వర్గాలు ఆయన్ను టార్గెట్ చేసినట్లుగా తెలుస్తోంది. అతని బెయిల్‌ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.

దీంతో అల్లు అర్జున్‌కు ఉచ్చు బిగుసుకుంటోంది. ఇటీవలే 4 వారాలపాటు మధ్యంతర బెయిల్‌పై బయట కొచ్చిన ఆయన సంధ్య థియేటర్ ఘటనపై ప్రెస్‌మీట్ పెట్టడం మరింత దుమారం రేగుతోంది. కేసు కోర్టులో ఉండగానే.. తాను ఏ తప్పూ చేయలేదని, తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం కూడా తనకు తెలీదని ప్రెస్ మీట్‌లో చెప్పారు. ఆ మరుసటి రోజు ఆమె చనిపోయిన విషయం తెలిసి షాక్‌కి గురయ్యానన్నారు. ఇదంతా కేసును ప్రభావితం చేసే విధంగా ఉందని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### నా తప్పేం లేదు..

ప్రెస్‌మీట్‌లో బన్నీ మాట్లాడిన తీరును పోలీసులు తమకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. సినిమా చూస్తున్న సమయంలో పోలీసులు తన వద్దకు వచ్చి జరిగిన విషయం చెప్పారని అంటున్నారని.. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. తనను పోలీసులు కలవలేదని, తనపై తప్పుడు అలిగేషన్స్ చేస్తున్నారని ఆవేదన చెందారు. తాను అన్ని జాగ్రత్తలు, పర్మిషన్స్ తర్వాతే థియేటర్ వెళ్లానని చెప్పారు. తానురోడ్ షో చేయలేదన్నారు. ఇక సినిమా చూస్తున్న సమయంలో జనం ఎక్కువయ్యారు వెళ్లిపోవాలని మా టీమ్ చెప్పగానే వెళ్లిపోయానని చెప్పుకొచ్చారు.

### హైకోర్టులో బెయిల్ రద్దు పిటిషన్

దీంతో అల్లు అర్జున్ విలేకరులతో మాట్లాడటాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకుంటున్నారు. అతని బెయిల్‌ను రద్దు చేయాలంటూ నేడో, రేపో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు టాక్. బెయిల్ నిబంధనలను ఉల్లంఘించి దర్యాప్తును ప్రభావితం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. మధ్యంతర బెయిల్‌పై ఉన్న సమయంలో ఇలాంటి ప్రెస్‌మీట్లు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని పోలీసులు తప్పు పడుతున్నారు. అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టడం వల్లనే ఇది మరింత ఉధృతం అయినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో పోలీసులు సైతం సీరియస్ ఉన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై మాట్లాడిన అనంతరం బన్నీ ప్రెస్ మీట్ పెట్టడం దుమారం రేపుతోంది. అదీకాకుండా ఈ కేసు కోర్టులో ఉండగానే బన్నీ బయటకొచ్చి ఇలా ప్రెస్‌మీట్ పెట్టడంతో దర్యాప్తును ప్రభావితం చేస్తున్నట్లు భావించి పోలీసుల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు రెడీ అయ్యారు.



### అర్జున్‌కు పోలీసుల నోటీసులు

◆ నేడు విచారణకు హాజరుకావాలని ఆదేశం

అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులు సోమవారం సాయంత్రం ఆయనకు చేరాయి. కోర్టులకు వెళ్లి పోలీసుల ఎదుట హాజరవ్వకుండా మినహాయింపులు తెచ్చుకుంటారన్న ఉద్దేశంతో పొద్దుపోయాక ఈ నోటీసులు పోలీసులు జారీ చేసినట్లుగా భావిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు ఈ అంశంపై చాలా సీరియస్‌గా ఉన్నారు. అందుకే అల్లు అర్జున్ దుమ్మా కొట్టే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి.



## డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి

◆ ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్

కశింకోట, మహానాడు: డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతోందని ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్ అన్నారు. అనకాపల్లి నియోజక వర్గం, కశింకోట గ్రామంలో 4 కోట్ల 53 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎంపీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనవరి ఎనిమిదోతేదీన అనకాపల్లి జిల్లాకు ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేస్తు న్నారని వెల్లడించారు. జిల్లాలో ఉన్న 90 కిలోమీటర్ల సాగర తీరాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే సంకల్పం, ముత్యలమ్మపాలెం బీచ్, అల్లూరి సీతారామరాజు స్మృతివనం అభివృద్ధి కొరకు అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు.

అనకాపల్లి నుండి రాజమండ్రి వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణం కొరకు త్వరలోనే టెండర్లు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అలాగే, అనకాపల్లి నుండి విశాఖపట్నం వరకు రోడ్డు అభివృద్ధి కొరకు చర్యలు, తుని నుండి నర్సీపట్నం చోడవరం మాడుగుల కొత్తవలస విజయనగరం మీదుగా హైవే కొరకు డిపిఆర్ సిద్ధం చేయాలని కేంద్ర మంత్రి నితిన్‌గాడ్కరి ఆదేశించినట్టు తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని, అనకాపల్లి జిల్లాలో సాగునీరుకి తాగునీరుకి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.



భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్ర పటానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, తదితరులు.



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బిజెపి సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు & కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి & బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 24, డిసెంబర్ 2024

# "స్వచ్ఛ ధర్మవరమే"లక్ష్యం

● మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం: ధర్మవరం ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యం అని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ధర్మవరం మండలంలోని తుమ్మలపల్లి – గ్రామంలో సుమారు రూ . 2 కోట్ల 23 లక్షలతో నూతన నూతనంగా డంప్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి మంత్రి భూమి పూజ చేశారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ధర్మవరం పురపాలక సంఘం సంబంధించిన వర్మి కంపోస్టు గత 8 సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉందని ప్రస్తుతం మరమ్మత్తుల పనులు పూర్తిచేసి నేడు పునః ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తద్వారా పురపాలక సంఘానికి ఒక సంవత్సర కాలంలో 90 రోజులకు 40 టన్నుల దాకా సేంద్రియ ఎరువు తయారుతోపాటు ఒక సంవత్సర కాలానికి రూ.14 లక్షలు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఒక రోజుకు 73 టన్నులు చెత్త ఉత్పత్తి జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. అలాగే వ్యక్తపదార్థాల సేకరణ కేంద్రం (ఎంఆర్ఎఫ్) ద్వారా తడి , పొడి చెత్తలను వేరు చేయడం జరుగుతుందన్నారు. ధర్మవరం






ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రాంతమని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రజలు విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉదార భావం కలిగిన వారందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం




సత్ఫలితాలు ఇచ్చిందని మంత్రి తెలిపారు. సమిష్టి కృషితో ధర్మవరం పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు పురపాలక సంఘం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా పరిశుద్ధ నీటి కారణంగా, దోమల వల్ల డేంగి డయేరియా, మలేరియా తదితర విష జ్వరాల బారిన పడకుండా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో కనీసం నీటి ట్యాంకులను శుభ్రం కూడా చేయలేకపోయిందని 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త గత ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిందని మంత్రి విమర్శించారు. రైతులకు నాణ్యమైన సేంద్రియ ఎరువులు అందించే క్రమంలో ఆ చెత్త నుంచే సంపద సృష్టించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర పథకాల ప్రజలు అవగాహన కలిగి అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు.

జన వికాస్ యోజన, అమృత్ తదితర పథకాల అమలు అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగ ,సిబ్బంది సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా పురపాలక సంఘం అధికారులు కాలువల్లో మురికి నీరు, రోడ్లపై చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు

ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

### మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి.

ధర్మవరం పురపాలక సంఘం కార్యాలయంలో బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచర్ల శ్రీలక్ష్మి తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండా మేరకు ధర్మవరం పురపాలక సంఘం 20 24-25 సంవత్సరంలకు సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 25 26 సంవత్సంమునకు తయారు చేయబడిన బడ్జెట్ అంచనాలు మంత్రి మరియు కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఆమోదించారు. అనంతరం పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు.

# ప్రజల సౌకర్యార్థం రవాణా సేవలు

◆ వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

పుట్టపర్తి: ప్రజలకు రవాణా శాఖ ద్వారా సేవలన్నీ సులభతరంగా అందించాలన్న ధ్యేయంతో ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంతంలో రవాణా శాఖ విభాగంను వర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డులో రవాణా శాఖ ఏర్పాటుచేసిన ఆన్లైన్ సేవలను మంత్రి ప్రారంభించారు.

జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్, కదిరి ఎం .వి.ఐ వరప్రసాద్ , ధర్మవరం ఎం.వి.ఐ రాణి, ఆర్డీవో మహేష్ ధర్మవరం తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ , రాష్ట్ర జనసేన నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి , ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఎల్ ఎల్ ఆర్, ఫిట్నెస్, పర్మిట్లు మంజూరు తదితర సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజలు రవాణా శాఖ ద్వారా సేవలు పొందాలంటే హిందూపురం ,అనంతపురం, కదిరి ప్రాంతాలకు వెళ్లే వారిని ప్రస్తుతం 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించే శ్రమను తగ్గించి ప్రస్తుతం తాత్కాలికంగా రవాణా



శాఖ కార్యాలయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రజలు అవసరమైన మేరకు రవాణా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో అనేక




పరిపాలన నిర్మాణాత్మకమైన సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో శాశ్వత రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయుటకు ఆర్డిఓ మరియు రవాణా శాఖ అధికారి ద్వారా భూసేకరణకు సంబంధించి ప్రతిపాదన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని దశాబ్దాల కాలంగా రవాణా శాఖ కార్యాలయం లేని కారణంగా ప్రజల సమస్యలను గుర్తించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, తాడిమర్రి ధర్మవరం పట్టణంతోపాటు రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి, సి.కే.పల్లి, కనుగానపల్లి మండల ప్రజానీకానికి కూడా ప్రమాణశాఖ సేవలు అందించడం జరుగుతుందన్నారు.


అందువల్ల ఈ ఆరు మండలాలకు సంబంధించిన ప్రజలు ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. అంతేగాక చెరువులకు నీరు పటలకు సాగునీరు జలజీవన్ మిషన్ పనులు తదితర కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మరి ముఖ్యంగా పట్టణ గ్రామాలలో గుంతలు లేకుండా రహదారుల నిర్మాణం కోసం సుమారు రూ.26 వేల కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నీరు అందించే విధంగా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ. 70 వేల కోట్ల రూపాయల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో పెట్రోల్ ,డీజిల్ ఆదా చేసే క్రమంలో ఎలక్ట్రానిక్ వాహనాలు కూడా ప్రభుత్వం ద్వారా వాడుకలో రానున్నాయని మంత్రి తెలిపారు.

# ఆత్మహత్యలకూ పన్నులు వేసేయండి

ఇంక ఊపిరి పీల్చుకోవడానికి మాత్రమే మిగిలింది.. పన్ను వేయడానికి !

క్యాపిటల్ గెయిన్స్ పేరుతో ఆస్తులు అమ్ముకుంటే... వచ్చే లాభాల పైన 12.5% నుంచి 20% పన్నులు మింగుతున్నారు !!



ఇప్పుడు వాహనాలు నష్టానికి అమ్ముకుంటే 18% పన్ను కట్టాలంట !!

ఇకనుంచి డిప్రిషియేషన్ (తరుగుదల) అనే క్లాజ్‌కి ఇన్కమ్ టాక్స్ లో అర్థం ఏముంటుంది !

కారు 12 లక్షలకు కొని, 9 లక్షలకు అమ్మితే... ఆ తేడా 3 లక్షల మీద 18% అంటే 54,000 పన్ను కట్టాలి!!

నువ్వు ఆదాయపన్ను పరిధిలో ఉంటే... TDS (టాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్) !

నువ్వు ఆదాయపన్ను పరిధిలో లేకపోతే... జీఎస్టీ & వ్యాట్ & ఎక్సైజ్ డ్యూటీ & సెస్సులు !!

రోడ్డెక్కితే... రోడ్ టాక్స్ !

హైవేలు ఎక్కితే... టోల్ టాక్స్ !!

బ్యాంక్ లో డబ్బులు జమ చేసుకుంటే... క్యాష్ డిపాజిట్ చార్జెస్ !

బ్యాంకులో డబ్బులు వాపస్ తీసుకుంటే... క్యాష్ విత్ డ్రా చార్జెస్ !!

తినాలనుకుంటే... సర్వీస్ ట్యాక్స్ !

విశ్రాంతి తీసుకోవాలనుకుంటే... లగ్జరీ ట్యాక్స్ !!

జీవిత భీమా కావాలనుకుంటే... జీఎస్టీ !

ఆరోగ్య భీమా కావాలనుకుంటే... జీఎస్టీ !!

బ్రతికుండడానికి ఎలాగూ ప్రభుత్వం వేస్తున్న అన్ని పన్నులూ... చచ్ నట్టు కడుతున్నాం !

కాబట్టి...

దేశంలో రోజుకి కొన్ని లక్షలమంది సూసైడ్ చేసుకునో, సహజంగానో చచ్ పోతున్నారు... వాళ్ళకు కూడా డెత్ టాక్స్ పేరుతో ముందే ముక్కుపిండి కట్టించేసుకోండి ఎలాగూ చచ్ పోతారు కాబట్టి.

అప్పుడైతే... బిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ అని డప్పులు కొట్టుకోవడానికి డబ్బులే డబ్బులు !!

**- రామకృష్ణ మేడికొండ**

# సత్యమేవ జయతే!

● సత్య ప్రమాణానికి నేటితో నాలుగేళ్ళు పూర్తి
● నిజం వైపు నిలిచిన బిక్కవోలు లక్ష్మీగణపతి
● సత్యప్రమాణం చేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిజాయితీకి దైవం అండగా నిలిచింది

అనపర్తి నియోజకవర్గం నాలుగేళ్ళ క్రితం సత్యప్రమాణం టాపిక్ తో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. నాడు మీడియా మొత్తం ఇదే అంశాన్ని హైలైట్ చేసింది. నాడు సత్యప్రమాణం చేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిజాయితీకి దైవం అండగా నిలిచింది. ప్రజలు ఎన్నికలలో బ్రహ్మరథం పట్టారు. నిజం నిప్పులాంటిదని నిరూపించి గెలిచిన నల్లమిల్లి తాను సత్యప్రమాణం చేసి నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా అదే బిక్కవోలు లక్ష్మీగణపతి స్వామి వారిని నేడు దర్శించుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు... వారి మాటలలో...

సత్యమేవ జయతే... గాంధీ మహాత్ముడు చెప్పిన విషయం.. సత్యమే జయిస్తుంది ఎప్పటికైనా అని.

2020 వ సంవత్సరం, డిసెంబరు 23 వ తేదీ.. ఇదే లక్ష్మీగణపతి ఆలయం ఒక అత్యద్భుతమైన రాజకీయ ఆవిష్కరణకి వేదికైంది.

ఆనాడు శాసనసభ్యునిగా ఉన్న డా.సత్తి సూర్యనారాయణరెడ్డి, వారి శ్రీమతి ఆదిలక్ష్మి, వారి సామంతరాజుల అవినీతి ఆ యేడాదిన్నర కాలంలో పెచ్చుమీరిపోయిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తున్న నేపథ్యాన్ని తట్టుకోలేక అసహనంతో వారు నన్ను సతీసమేతంగా సత్యప్రమాణానికి ఆహ్వానించడం, నేను దానికి అంగీకరించి సత్యప్రమాణానికి రావడం ఈ సంఘటన నియోజకవర్గ ప్రజలకే కాకుండా ప్రపంచ వ్యాప్త తెలుగు వారందరికీ తెలిసేలా చేసింది

ఆరోజున నేను సత్యప్రమాణానికి ఇష్టపడను అనుకొని నాటి శాసనసభ్యులు నాకు సవాల్ విసరడం, నేను రావడానికి అంగీకరించడంతో వారు పోలీసులను పురమాయించి నాపై, మా నాయకులపై దాష్టీకం జరిపించి మమ్మల్ని హౌస్ అరెస్టులు చేయించడం జరింది. మరలా మాట మార్చి వారు మధ్యాహ్నం 2.30 కి ప్రమాణం చేస్తారు మీరు 4.30 కి



చేయండి అంటూ పోలీసులతో రాయబారం చేయించడం దానికి నేను అంగీకరించకపోవడం జరిగింది. చివరకు మీడియా జోక్యంతో ఇద్దరినీ 2.30 గంటలకే చేయించే ఏర్పాట్లు జరిగాయి

ఆంక్షల నడుమ, విపరీతమైన పోలీసు బందోబస్తు మధ్య, రోప్ పార్టీల సహకారంతో ఇక్కడకి తీసుకువస్తే ఇక్కడ సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి ప్రవర్తించిన తీరు ఎంత దుర్మార్గంగా ఉందో ప్రపంచం అంతా చూశారు.

ఏ ఆలయంలోనూ లేని విధంగా ఇక్కడ సాక్షాత్తు మూలవిరాట్ ని స్పృశించే అవకాశం ఉంది. ఆ మూలవిరాట్



సన్నిధిలో ఉన్నామనే స్పృహ లేకుండా నాడు ఆదిలక్ష్మి ప్రవర్తించిన తీరు దారుణం. స్వామి వారి సన్నిధిలో ఉండి కూడా నన్ను పరుష పదజాలంతో దూషించగా సూర్యనారాయణ రెడ్డి అసహనంతో సాక్షాత్తూ ఆ స్వామి వారి పైనే చెయ్యి చేసుకోవడం మనం చూసాం. ఈ చర్యతో ఆ లక్ష్మీగణపతి స్వామి వారి నుదిటిపై నున్న వెండి బొట్టు రాలి క్రింద పడిపోవడం మనం చూసాం.

ఇంతటి అసహనానికి గురై వారు మమ్మల్ని పరుషపద జాలంతో దూషించినా, అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నా మేము సంయమనంతో వ్యవహరించి వారు అడిగిన విధంగా ఆ స్వామి వారి తొండంపై నేను నా భార్య చేతులు ఉంచి ప్రమాణం చేస్తే ఆదెమ్మ దంపతులు మాత్రం పూలదండలపై చేతులు వేసి ప్రమాణం చేశారు.

పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఈ కార్యక్రమం జరిగితే సూర్యనారాయణరెడ్డి బయటకు వచ్చి మహాలక్ష్మి ప్రమాణం చేయలేదు అని చెప్పడం జరిగింది. అయితే ఆయన మాటలు అబద్దం అని నిరూపించేలా మా సుబ్బారెడ్డి సత్యప్రమాణం సంఘటన వీడియో తీయడం, ఆ వీడియోని మీడియాకి అందించడం ఆరోజు 5 కంటల పాటు టీవి ఛానెల్స్‌లో డిబేట్ జరగడం ఆ డిబేట్ లో సూర్యనారాయణరెడ్డి సభ్యత, సంస్కారం లేకుండా ప్రవర్తించడం ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ చూశారు.

అయినప్పటికీ కూడా వారి వాదననే బలపరుచుకుంటూ అసత్యాన్ని సత్యంగా వమ్మించే ప్రయత్నాన్ని చేసారు కానీ చివరకు సత్యమే గెలిచింది అనేది వాస్తవం. భగవంతుడు ఎవరినీ శిక్షించడు, ఎవరికీ వరాలనివ్వడు. ఎవరి అర్హతను బట్టి, ప్రవర్తనను బట్టి అవకాశాలు ఇస్తాడు. ఆ అవకాశాలను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని కల్పిస్తాడు

గణపతి అంటే ప్రకృతి ఆరాధనకు చిహ్నం. జగన్మోహనరెడ్డికి ఉన్నట్లు క్విడ్ ప్రోకో లు ఆయనకు ఉండవు. సూర్యనారాయణరెడ్డి దంపతులకు భగవంతుని దగ్గర కూడా క్విడ్ ప్రోకోనే. ప్రతీచోటా భగవంతునికి మనం ఏం ఇస్తున్నాం.. భగవంతుడు మనకేం ఇవ్వాలి అనే ఆలోచనే వారికి. అదే డిసెంబరు 23, 2020 న జరిగిన సంఘటన.

నాకు శాసనసభ్యుల టికెట్ డోలాయమానంలో ఉన్న తరుణంలో సూర్యనారాయణరెడ్డి ఇక్కడకు వచ్చి భగవంతుని మీద అసత్య ప్రమాణం చేసినందునే టికెట్ రాలేదంటూ మాట్లాడటం జరిగింది. కానీ నాకు టికెట్ దక్కనీయకూడదంటూ వారు చేసిన ప్రయత్నం కారణంగా వారికి రాజకీయంగాను నష్టం జరిగింది, ఆర్ధికంగాను నష్టం జరిగింది. నాకు టికెట్ రాకుండా చేసేందుకు వారు అనేక కోట్ల రూపాయిలు ఖర్చు చేయడం జరిగింది. అదంతా బూడిదలో పోసిన పన్నీరు అయింది

ఈరోజు సత్యం గెలిచింది అనే విషయం మాత్రమే నేను చెపుతున్నా తప్పించి.. నేను వక్రభాష్యాలు చెప్పడం లేదు. లక్ష్మీగణపతి ఆశీస్సులతో, కార్యకర్తల శ్రమతో, ప్రజల అండదండలతో నేను శాసనసభలో అడుగుపెట్టడం జరిగింది. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తూ ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 24, డిసెంబర్ 2024

## 'డాకు మహారాజ్'లో సరికొత్త బాలకృష్ణను చూస్తారు

### - చిత్ర దర్శక నిర్మాతలు

నందమూరి అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ప్రచార చిత్రాలతో ఆ అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండ టంతో ప్రచార కార్యక్రమాలలో జోరు పెంచిన చిత్ర బృందం తాజాగా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ,



"గత 20-30 ఏళ్ళలో బాలకృష్ణని చూడనంత కొత్తగా 'డాకు మహారాజ్'లో కనిపించబోతున్నారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. బాలకృష్ణ కెరీర్ లో గుర్తుండిపోయే చిత్రాలలో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుంది. జనవరి 12న ప్రపంచం వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నాం. ప్రచార కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాం " అన్నారు.




## అన్‌స్టాపబుల్' సీజన్ 4లో విక్టరీ వెంకటేశ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేశ్ ఒకే వేదికపై సందడి చేయనున్నారు. బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న సెన్సేషనల్ షో 'అన్‌స్టాపబుల్' సీజన్ 4 లేటెస్ట్ ఎపిసోడ్‌కు వెంకటేశ్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్లింప్స్ విడుదల చేశారు. గ్లింప్స లో వెంకటేశ్, బాలకృష్ణ స్టైల్‌లో తొడగొడుతూ, వెంకటేశ్ స్టైల్‌ను బాలకృష్ణ అనుకరిస్తూ కనిపించడం వైరల్ గా మారింది.

ఈ ఎపిసోడ్‌లో 'సంక్రాంతి వస్తున్నాం' టీం కూడ సందడి చేయబోతోంది. అభిమానులు, ప్రేక్షకులు ఎంత గానో ఎదురుచూస్తున్న ఈ ఎపిసోడ్ ఈ నెల 27 రాత్రి 7 గంటల నుంచి ఓటీటీ 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.



## ఘనంగా 'వారధి' ప్రీరిలీజ్

మరో యూత్ ఫుల్ థ్రిల్లర్ థియేటర్లలోకి రాబోతుంది. అనిల్ అర్కా, విహారికా చౌదరి జంటగా రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'వారధి'. ఈ మూవీ ఈ నెల 27న థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తాజాగా ఈ మూవీ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీరిలీజ్ ఫంక్షన్ జరుపుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రచీర మూవీ డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ... "ఇది యూత్ ను ఆకట్టుకునే రొమాన్స్ థ్రిల్లర్ లా ఉంది. కాన్సెప్ట్ బాగుంది. హిట్ కొట్టాడం ఖాయంగా కనిపిస్తోంది. డైరెక్టర్ కు, చిత్ర యూనిట్ సభ్యులకు శు భాకాంక్షలు." అని చెప్పారు.

ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకృష్ణ మాట్లాడుతూ, "ఇది ఒక ఎమోషన్ డ్రామా. భార్య భర్త మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా భావోద్వేగంగా తతెరకెక్కించాము. కొత్త వాళ్ళతో చేసిన ఈ మూవీ చాలా ఫ్రెష్ గా ఉంటుంది. మన ఇంటి పక్కనే జరుగుతున్నట్టు అనిపిస్తుంది. చాలా నాచురల్ గా ఉంటుంది. ఈ నెల 27న విడులవుతున్న ఈ సినిమా అందరు చూడండి అని తెలిపారు.

## 'శంబాల' ఫస్ట్ లుక్



వర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ ప్రస్తుతం డిఫరెంట్ కథా చిత్రాలను చేస్తున్నారు. ప్రస్తుతం మేకర్లు అంతా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఆ నూతన ప్రపంచంలోకి ఆడియెన్స్‌ను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా 'శంబాల' చిత్రాన్ని ఆది సాయి కుమార్ చేస్తున్నారు. 'ఏ' యాడ్ ఇన్ఫినిటిమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి ఖర్చులకు రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా శంబాల ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు.

శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఆది సాయికుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## మ్యాక్స్‌తో మాట్లాడేటప్పుడు మ్యాగ్జిమమ్ సైలెన్స్ మైంటైన్ చేయాలి 'కిచ్చా' సుదీప్



కన్నడ స్టార్ 'కిచ్చా' సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మ్యాక్స్'. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్, 'అఖండ' ఫేమ్ శరత్ లోహితస్య కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. 'మా పొలిటికల్ కెరీర్ కి ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్' అని వాయిస్ ఓవర్‌లో డైలాగ్ వస్తుండగా ట్రైలర్ మొదలైంది. 'అఖండ'తో పాటు తెలుగు సినిమాలు కొన్నిటిలో నటించిన శరత్ లోహితస్యను చూపించారు. ఆయన పొలిటికల్ లీడర్ క్యారెక్టర్ చేసినట్టు అర్థం అవుతోంది. ఆ తర్వాత సునీల్ క్యారెక్టర్ పరిచయం చేశారు. ఆయన బ్రూటల్ విలన్ రోల్ చేశారని అర్థం అవుతోంది. ఓ మనిషిని సునీల్ క్రూరంగా నరికినట్టు చూపించారు. ఆ తర్వాత తమ కూతురు మిస్సింగ్ అని ఓ తల్లి కన్నీరు పెట్టుకుంటుంది. బైకర్ గ్యాంగ్స్, విలన్స్, పోలీస్... ఒక టెన్షన్ వాతావరణం క్రియేట్ అయ్యింది. వరలక్ష్మి శరత్ కుమార్ పోలీస్ రోల్ చేశారు.

## నా శ్వాసే నువ్వే.. లిరికల్ సాంగ్

చరణ్ సాయి, ఉషశ్రీ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న సినిమా ఇట్స్ ఓకే గురు. ఈ చిత్రాన్ని వండర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మణికంత ఎం రూపొందిస్తు న్నారు. త్వరలో ఇట్స్ ఓకే గురు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి హీరో సిద్ధార్థ్ పాడిన నా శ్వాసే నువ్వే లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. నా శ్వాసే నువ్వే పాటను సంగీత దర్శకుడు మోహిత్ రెహ్మానియక్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా..రాహుల్ రెడిన్ఫినిటీ లిరిక్స్ రాశారు. హీరో సిద్ధార్థ్ ఆకట్టుకునేలా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - 'నా శ్వాసే నువ్వై పోయావే, నా ప్రాణం నీదంటూ, నా మనసే నీదై పోయిందే, నేనంటే నువ్వంటూ, రోజంతా హంగామా జరిగేలా, ప్రతి పూటా పండగలా పెరిగావే, నాలోని అణువణువు తెలిసేలా మైండంతా మైకెట్టి అరిచావే....' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.



## 27న 'లీగల్లీ వీర్'

హాట్ టాపిక్‌గా మారుతూ అరుదైన లీగల్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మూవీ 'లీగల్లీ వీర్'. రవి గోగుల దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సిల్వర్ కాస్ట్ బ్యానర్ పై శాంతమ్మ మలికిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ఈ సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వీర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాకు ఎటువంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేదు. కరోనా టైమ్‌లో పాడ్ కాస్ట్ చేయాలనే ఆలోచన వచ్చింది. ఆ సమయంలో సినిమా వాళ్ళతో పరిచయం ఏర్పడింది. ఓ మంచి సినిమా చేద్దాం అనుకుని, లీగల్ లాయర్‌ను కాబట్టి నాకు ఈ పాత్ర చేయడం సులభంగా అనిపించింది. ఇంత వరకు మన దగ్గర లీగల్ థ్రిల్లర్ సినిమాలు అంతగా రాలేదు." అని అన్నారు. రియల్ కోర్టు డ్రామా ఎలా ఉంటుందో




చూపించాలని అనుకున్నామని చెప్పారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. డిసెంబర్ 27 ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144